


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 09 జనవరి 2026

పేజిలు 18




# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..

03

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఆసుపత్రిలో తీవ్ర దుర్గంధం
- నిరసనకు దిగిన కార్మికులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

అనంతపురం, మేజర్ న్యూస్

“నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని కార్మికులు గురువారం నిరసనకు దిగారు. గురువారం ఉదయం నుంచి వీధులకు హాజరు కాకపోవడంతో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దారుణమైన పరిస్థితికి కూటమి ప్రభుత్వం ప్రధాన కారణం అంటూ తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.



## రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

**పంటల ఆర్థిక సహాయంపై జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహణ**

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: జిల్లాలో రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం కావాలని.. ఆ దిశగా కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థా యి సాంకేతిక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో 2026ఉ27 సంవత్సరానికి జిల్లాలో సాగు చేయనున్న వివిధ పంటలకు అందించబోయే ఆర్థిక సహాయం, పంటల వ్యయ అంచనా, రైతులకు అందాల్సిన రుణ పరిమాణం, వడ్డీ భారం తగ్గింపు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, దిగుబడుల ఆధారంగా రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించి రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీకి పంపేందుకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు

మిగతా 3లో

## రోడ్డు మీద తొందర కాదు...

# భద్రత ముఖ్యం

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్.. లహరి..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :

రోడ్డు వారోత్సవాల్లో భాగంగా బళ్లారి బైపాస్‌లో అవగాహన కార్యక్రమాలు.



రోడ్డు వారోత్సవాల సందర్భంగా ఎం.వి.ఐ. లహరి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా బళ్లారి బైపాస్ రహదారిపై రోడ్డు భద్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో

మిగతా 4లో



## ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలి-వడ్డెర్లు

**ప్రకృతి సంపదపై పెత్తందార్ల పెత్తనం ఏంటి...?**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: స్థానిక ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించి మాకు జీవనోపాధి కల్పించడంలో ముందుండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీని బయన్నపేట వడ్డర్లు స్థానిక ఎమ్మెల్యే ఆశ్రయించారు. స్థానికులను కాదని ప్రకృతి సంపదపై పెత్తందారుల పెత్తనం ఏంటని బయన్నపేట గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బ్రతకడానికి ఆ కొండ తప్ప ఒక్క సెంటు భూములేని నిరాశ్రయులు.., కూటికోసం కోటి కష్టాలు అన్నట్లు 40 ఏళ్లుగా అదే కొండలో రాళ్లు కొట్టి కష్టం చేసుకుని జీవిస్తున్న బయన్నపేట వాసులకు..... పెద్ద కష్టం వచ్చి పడింది. కార్పొరేట్ గ్రానైట్ నిర్వాహకుల ఘనకార్యంతో దాదాపు 150 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వివరాలకెళితే మండల పరిధిలోని బయన్నపేటలో దాదాపు అందరూ రాళ్లు కొట్టుకుని జీవనం సాగించేవారే. కొత్తగా వచ్చిన కార్పొరేట్ గ్రానైట్ వ్యాపారి అందర్నీ మచ్చికగా చేసుకుని గ్రానైట్ వ్యాపారం సాగిస్తూ కోట్లు కొల్లగొడుతున్నాడు. వాటి నుంచి వచ్చిన వేస్ట్ రాళ్ల ముక్కలను మీరే అందరూ అందరూ కలిసి కంకర గా మలుచుకొని

మిగతా 4లో

## రాయలసీమ రైతులను మోసం చేసింది

# జగన్ రెడ్డి కాదా?

03



రూ.12వేల కోట్లు కేటాయించి పనులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుదే

### జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కేవలం టెండర్లకే పరిమితం

- అనంత జిల్లాను నట్టేట ముంచిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే
- గత వైసిపి ప్రభుత్వం బీటీపీ కాలువలో గంపెడు మట్టి తీయలేదు
- నియోజకవర్గ 95 శాతం వ్యవసాయంపై ఆధారపడ్డారు
- మాజీ మంత్రి అభివృద్ధిని మరిచి అవినీతిలో కూరుకుపోయింది



- అభివృద్ధికి శ్రమిస్తాం, అవినీతిని తిరస్కరిస్తాం
- వచ్చే మూడేళ్లలో ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తాం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

### నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా - ఎమ్మెల్యే సురేంద్రబాబు

## రైల్వేస్థలాల అద్దెలుచెల్లించని వాణిజ్య నిర్మాణాల తొలగింపు..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైల్వేస్థలాలను లీజుకు తీసుకుని సకాలంలో, నెలల తరబడి అద్దెలు చెల్లించని వ్యాపారస్తులకు చెందిన నిర్మాణాలను రైల్వేశాఖ తొలగించింది. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్ లో ఖాళీగా ఉన్న రైల్వే స్థలాన్ని పలువురు అద్దెకు తీసుకుని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నెలల తరబడి రైల్వేకు అద్దెలు చెల్లించకపోవడంతో రైల్వే యాజమాన్యం అనేక దఫాలుగా అద్దెలు,వాటికి సంబంధించిన బకాయిలను చెల్లించమని నోటీసుల ద్వారా, వ్యక్తిగతంగా సదరు వ్యాపారస్తులకు తెలియజేసిన వ్యాపారస్తుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో అంశాన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వేశాఖ గురువారం ఎట్టకేలకు గట్టిభద్రతలనడుమ అద్దెలు చెల్లించని వ్యాపారస్తులకు చెందిన నిర్మాణాలను జెసిబిల సహాయంతో తొలగించింది.

## సీమ రైల్వే డివిజన్‌లో ఈ ఏడాదిలో 194 మంది సిబ్బంది పదవీ విరమణ..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్లో ఈఏడాదిలో వివిధ విభాగాలలో, కేటగిరీలలో పనిచేస్తున్న 194 మంది సిబ్బంది పదవీ విరమణ చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జనవరిలో ఎనిమిది మంది, ఫిబ్రవరిలో పది మంది, మార్చిలో–16మంది, ఏప్రిల్ లో–19 మంది, మే మాసంలో–33 మంది, జూన్ లో అత్యధికంగా –45 మంది, జూలైలో–21 మంది, ఆగష్టులో–15 మంది, సెప్టెంబర్ లో నలుగురు, అక్టోబర్ లో ఆరుగురు, నవంబర్ లో ఆరుగురు, డిసెంబర్ లో –11 మంది చొప్పున ఈఏడాదిలో మొత్తం 194 మంది రైల్వే సిబ్బంది 2026లో పదవీవిరమణ చేయనున్నారు.

## బహుజనుల అభ్యున్నతే లక్ష్యం..

### ఏఐబీడబ్ల్యూఏ వ్యవస్థాపకులు మనవల ఆంజనేయులు ఏఐబీడబ్ల్యూఏ జిల్లా కమిటీ ఎంపిక




అనంతపురం విద్య మేజర్ న్యూస్: వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అఖిల భారత బహుజనుల సంక్షమ సంఘం పని చేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మనవల ఆంజనేయులు తోపాటు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంసీ నాగరాజుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీలో జిల్లా గౌరవాధ్యక్షుడు ముకుందాపురం రవిరాజ్, జిల్లా అధ్యక్షుడు పి.యాలేరు ఎగ్గిడి గోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దప్ప గారి గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముంతిమడుగు శ్రీరాములు, చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా కార్యదర్శి కనుంపల్లి గోపాల్‌తోపాటు జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసిన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బహుజనుల సంక్షమం కోసం తమవంతు కృషి చేస్తామని, తమపై నమ్మకం ఉంచి తమకు ఈ పదవులు ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంసీ నాగరాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'నేటి దినపత్రిక సూర్య' నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కూడేరు సిఐ రాజు



కూడేరు మేజర్ న్యూస్ :స్థానిక మండల కేంద్రంలోని కూడేరు పోలీస్ స్టేషన్ సిఐ రాజు వారి సిబ్బంది ఆధ్వర్యంలో సూర్య నేటి దినపత్రిక 2026 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ. వాస్తవ కథనాలు నిర్భయంగా రాస్తూ ప్రజలకు అండగా నిలబడినటువంటి.సూర్య దినపత్రిక ను కొని యాడారు, సూర్య దిన పత్రికయాజమాన్యానికి పాత్రికేయ మిత్రులకు రాబోయే భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామానాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోండి

### రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై చిన్నరాయుడు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి అయిన వై విశ్వనాథ రెడ్డి మరియు గుమ్మగట్ట ఎస్ ఐ చిన్నరాయుడు గుమ్మగట్ట జెడ్ పి హైస్కూల్ దగ్గర ఆటో , ట్రాక్టర్లు మరియు ద్విచక్ర వాహనా దారులతో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో దాదాపుగా 50 మంది పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎంవీ ఐ ,మాట్లాడుతూ ముఖ్యంగా గుమ్మగట్ట పరిసర ప్రాంతాలలో ఆటోలు సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తున్నారు, రాత్రి పూట లైట్లు లేకుండా , లైసెన్సులు లేకుండా మద్యము సేవించి వాహనములు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేసారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన జరిగే ప్రమాదాల వివరాలు, ప్రమాదాలు జరుగుతున్న విధానాలు, మద్యం సేవించి ప్రమాదాలు చేయటం వలన పడే జైలు శిక్షల గురించి కక్షన్నంగా తెలియజేసారు. డ్రైవింగ్ లో సెల్ ఫోను వాడకం, యువత అతివేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజెయడం జరిగింది. గత సంవత్సరము గుమ్మగట్ట లో జరిగిన స్కూలుబస్సు ప్రమాదం గురించి మాట్లాడుతూ , బస్సు డ్రైవరు సెల్ ఫోను మాట్లాడుతూ బండిని నడపడమూ వలన వాహనము కంట్రోల్ తప్పి పల్టీలు కొట్టిందని, దాని వల్ల కొంతమంది స్కూలు పిల్లలు గాయపడ్డారని తెలియజేసారు కావున వాహనాము నడిపేటప్పుడు సెల్ఫోన్ వాడటం అత్యంత ప్రమాదకరమని తెలియజేసారు.

ఈ సమావేశంలో పాల్గొన్న గుమ్మగట్ట ఎస్ ఐ చిన్నరాయుడు మాట్లాడుతూ రోడ్లమీద ధాన్యాన్ని ఆరబోయటం వలన వాహనాలు ఆ ధాన్యాన్ని దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇది తీవ్రంగా ఖండించవలసిన విషయమని తెలియజేసారు.

## గూడ్స్ రైలింజన్ నుండి విడిపోయిన బోగీలు

### ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న రైల్వే అధికారులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం ఉదయం గూడ్స్ రైలింజన్ నుండి 45 బోగీలు విడిపోయాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కర్నాటకలోని మైసూర్ నుండి బళ్లారి సమీపంలో ఉన్న జిందాల్ పరిశ్రమకు ముడిఇనుము తో కూడిన డస్ట్ ను గూడ్స్ రైలు తీసుకెళుతోంది. అయితే రాయదుర్గం రైల్వే స్టేషన్ సమీపంలోని కణేకల్లు రోడ్డు రైల్వే క్రాస్, ఎల్సీ నంబర్ 35 వద్ద వ్యాగన్ లింక్ కట్టవడంతో, ఇంజన్ తో పాటు 6 బోగీలు మాత్రం ముందుకు వెళ్లగా కిలోమీటర్ దూరంలో 45 బోగీలు ఆగిపోయాయి. అప్రమత్తమైన గూడ్స్ రైలు డ్రైవర్ ఈ సమాచారాన్ని రైల్వే ఉన్నతాధికారులకు చేరవేశారు. స్పందించిన అధికారులు ఆగమేఘాల మీద రైలింజన్ కు విడిపోయిన 45 బోగీలను తగిలించి, రైళ్లకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ప్రాణనష్టం గాని, ఆస్తి నష్టం గాని జరగకపోవడంతో దుర్గం ప్రజలు, రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిజవల్లి రైతుకు సంక్రాంతి పురస్కారం

### నాడు ఉపరాష్ట్రపతి వెంకయ్య చేతులమీదుగా. నేడు ఎంపీ చేతుల మీదుగా అవార్డు.





కుందుర్పి (మేజర్ న్యూస్) మండలానికి చెందిన రైతు జీటీ బాలవర్ధన్ రాజుకు సంక్రాంతి పురస్కారం దక్కింది. రైతునేస్తం ఫౌండేషన్ మరియు విజ్ఞాన్ డ్రీమ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాష్ట్రంలో పలువురు అభ్యుదయ రైతులకు సంక్రాంతి పురస్కార అవార్డుల ను అందిస్తారు.ఈ సంక్రాంతి సందర్భంగా ఈసంవత్సరం మండలానికి చెందిన రైతు గొల్ల బాలవర్ధన్ రాజుకుపురస్కారం దక్కింది.గుంటూరులోని విజ్ఞాన్స్ డ్రీమ్స్ యూనివర్సిటీ లో గురువారం జరిగిన సంక్రాంతి పురస్కారం పంపిణీలో గుంటూరు పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు,రైతునేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వర రావు చేతులమీదుగా రైతు బాలవర్ధన్ సంక్రాంతి పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన కుందుర్పి మండలం కర్ణాటక సరిహద్దుల్లో మారుముల ప్రాతం నిజవల్లి గ్రామానికి చెందిన రైతుకు సంక్రాంతి పురస్కారం అవార్డు చాలా సంతోషం. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న బాలవర్ధన్ మల్బరీ సాగులో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాడు. అందులో భాగంగానే 2017లో అప్పటి భారత ఉపరాష్ట్రపతి ఈవెంకయ్యనాయుడు చేతుల మీదుగా బాలవర్ధన్ ఆదర్శ రైతుఅవార్డు అందుకున్నాడు నాడు రాష్ట్రపతి చేతుల మీదుగా,నేడు ఎంపీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవటంతో అనేకమంది మండలరైతులు,ప్రజాప్రతినిధులు హార్దం వ్యక్తం చేశారు.

## ఇంచార్జ్ తహశీల్దార్‌గా బాధ్యత తీసుకున్న శ్రీధర్ మూర్తి



నార్పల మేజర్ న్యూస్ మండలంలోని తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అరుణకుమారి బదిలీపై వెళ్లడం అందరికీ తెలిసినదే. తహశీల్దార్ లేక ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమస్యలను పరిష్కరించడానికి. బుక్కరాయసముద్రం మండలంలో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ మూర్తిని , నార్పల మండల తహసిల్దార్ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని నార్పల మండల తాసిశీల్దార్ గా శ్రీధర్ మూర్తి గురువారం బాధ్యతలు చేపట్టడం జరిగింది.

## ఉత్తమ కార్యకర్తగా ఎంపికైన మండల వాసి



నార్పల, మేజర్ న్యూస్: మండల టిడిపి ఉత్తమ కార్యకర్తగా నార్పల మండలానికి చెందిన దాసోళ్ల గణేష్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం సింగనమల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ చేతులమీదుగా ఉత్తమ సేవా కార్యకర్త ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. టిడిపి పార్టీకి గత 14 సంవత్సరాలుగా కార్యకర్తగా పనిచేస్తున్నానని, తమ సేవలను గుర్తించి ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసినందుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలను గణేష్ తెలిపారు. అలాగే టిడిపి పార్టీకి కృషి చేయడంలో తమను వెన్నంటి నడిపించిన టూ మెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడుకి, ఆలం వెంకట నరసానాయుడికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. మునుముందు కూడా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పోరాడుతానని తెలిపారు. ఉత్తమ కార్యకర్త ఎంపికలో చొరవ చూపిన దార్శనికుడు ఆలం వెంకట నరసానాయుడికి మరొకమారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## సీమ మీదుగా బెంగళూరు కంటోన్మెంట్-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా ప్రయాణీకులరద్దీని దృష్టిలో ఉంచుకొని, బెంగళూరు–గుల్బర్గా–బెంళూరు మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు నుండి గుల్బర్గా వెళ్ళే నంబర్ 06207 ప్రత్యేక వీక్లీఎక్స్ ప్రెస్ ఈనెల10 నుండి ఫిబ్రవరి28 వరకు ప్రతి శనివారం రాత్రి 07:20అబశ్రీశ్రీ గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుండి బయలుదేరి ఆదివారం ఉదయం 09:30 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో గుల్బర్గానుంచిబెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నంబర్ 06208 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల11 నుండి మార్చి01 వరకు ప్రతి ఆదివారం ఉదయం 09:35 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 08:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. ఈరైళ్ళుమార్గమధ్యంలో యలహంక, హిందూపురం,ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ్బాద్, స్టేషన్లలో నిలుస్తాయి.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..

▸▸ మొదటి పేజీ తరువాయి

పట్టించుకోవాల్సిన అధికారులు సదరు కాంట్రాక్టర్ కు వంతు పాడుతుండడంతో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో ఇంజక్షన్లు మురికి ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోవడంతో తీవ్రమైన వాసన వస్తున్న తప్పని పరిస్థితుల్లో రోగులకు వైద్యం అందాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో పరిస్థితి అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది.

**కార్మికులు కాంట్రాక్టర్ మధ్య ఘర్షణ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు కాంట్రాక్టర్ మధ్య బుధవారం చోటు చేసుకున్న ఘర్షణ నేపథ్యంలో కార్మికులు నిరసనకు దిగారు. వారు తమ విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడ ఉండడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కనీసం ప్రత్యామ్నాయ మార్గాలలో చర్యలు చేపట్టాల్సిన అధికార యంత్రాంగం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి రావాలంటేనే భయం పడే పరిస్థితి నెలకొంది. ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడంతో పరిస్థితి పూర్తిగా చేయి దాటి పోయిందని ఇక చేసేదేమీ లేదంటూ హెచ్చరిస్తున్నారు.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో శానిటేషన్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఏకంగా కార్మికులు తమ విధులను బహిష్కరించి ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన కు దిగారు. దీంతో ఆయా వార్డులలో చెత్తను తీసుకోకపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ ఆసుపత్రి ప్రాంగణం అత్యంత దయనీయంగా మారింది. ఇలాగే కొనసాగితే ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇన్ఫెక్షన్లు పెద్ద ఎత్తున చోటుచేసుకుని కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందనే వాస్తవాన్ని ఇక్కడి అధికారం యంత్రాంగం గుర్తించాలని కోరుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇలా ఉంటే ఇక రాష్ట్రంలోని పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది.

# రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా ప్రణాళికలు సిద్ధం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పంటల సాగులో పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రుణాలు సకాలంలో అందేలా బ్యాంకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభ్యుదయ రైతుల సూచనలు కూడా విధాన రూప కల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి కె. సురేఖ రాణి, ఎల్డిఎం రమణ కుమార్, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు, అభ్యుదయ రైతులు, పుట్టపర్తి సంఘం అధ్యక్షులు వెంకట రాముడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వచ్చే సంక్రాంతికి మండలంలోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. గురువారం ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షత నిర్వహించగా తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ ఐజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని చెప్పారు. ఎంఈఓ 2 రమాదేవి మాట్లాడుతూ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు గుర్తు చేశారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు 1నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ మండలంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల శాశ్వత భవనాల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# రాయలసీమ రైతులను మోసం చేసింది జగన్ రెడ్డి కాదా?

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాయలసీమ రైతులను మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో కేవలం టెండర్లకే పరిమితమైందని, ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రజా వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసిపి పర్వతం ఐదు సంవత్సరాలు టెండర్లకే పరిమితం అయిందని, రూ.12వేల కోట్ల కేటాయించి పనులు పూర్తిచేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం బి టి పి కాలువలో గంపెడు మట్టి కూడా తీయలేదన్నారు. నియోజకవర్గంలో 95% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నా రని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, అభివృద్ధి చేయకుండా, ప్రజలపై దౌర్జన్యాలు, అక్ర మాలు, అవినీతిలో మంత్రి కూరుకుపోయిందని అన్నారు. నియోజకవర్గ అభి వృద్ధికి శక్తివంచనీయ లేకుండా శ్రమిస్తానని, అవినీతికీ తావు లేకుండా పనిచేస్తామని, నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో ప్రతి గ్రామానికి రోడ్లను వేస్తామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 33 మంది బాధితులకు, 22లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే సురేంద్రబాబు బాధ్యతలకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, నన్ను గెలిపించిన ప్రజలకు రుణం తీర్చుకోవడానికి, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధిని చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు భావోద్వేగానికి గురై తెలిపారు.

# 12నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల సమ్మె



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** ఈ నెల 12 నుంచి అద్దె ఆర్టీసీ బస్సు యాజమాన్యం సమ్మెకు సిద్ధమవుతున్నారు. అట్టి అధికారులకు నోటీసులు కూడా అందజేసినట్లు తెలిసింది. అద్దె బస్సులు సమ్మెలోకి దిగితే బొమ్మనహాలు మీదుగా బళ్ళారి కి వెళ్లే వాహనాలు రద్దు అవుతాయి. దీంతో సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికులు ఇబ్బందులు గురవుతారు. ఈ సమ్మె జరుగుతుందో లేదో వేచి చూడవలసి ఉంది.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం 9వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు మండల ఎంపీపీ సి పెద్దన్న అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. కావున మండల సర్వసభ్య సమావేశంనకు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులందరూ తప్పక హాజరు కావాలని కోరడమైనది. మండల స్థాయి అధికారులు అందరూ మీ మీ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఎంపీడీవో లక్ష్మనారాయణ కోరారు.

# నూతన ఎంపీపీ ప్రమాణ స్వీకారంకు తరలిరండి

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు ఎంపీపీగా ఎన్నికైన ముల్లంగి నాగమణి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని బొమ్మనహాల్ మండల కన్వీనర్, బలరాం రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, టిడిపి నాయకుడు ముల్లంగి నారాయణస్వామి పిలుపునిచ్చారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మండలంలో పంట పొలాలను పరిశీలించిన ఎన్జీ రంగా వ్యవసాయ విస్తరణ సంచాలకులు డా .శివ నారాయణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం నందు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ మండల పరిధిలోని కాలువపల్లి మరియు హనిమిరెడ్డి పల్లి గ్రామాలను గురువారం సందర్శించి వేరుశనగ మరియు కంది పంటల క్షత్ర పరిశీలన చేశారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాదాయకంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం నందు ఉన్న శాస్త్రవేత్తల ద్వారా తమ ప్రశ్నలను నివృత్తి చేయించుకోవాలని అలాగే కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ ఆత్మ నుంచి రైతులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారితో వక్క, వరి మరియు కొబ్బరి పంటలలో చీడపీడల నివారణ గురించి తెలియజేశారు. అలాగే కాలువ పల్లి నందు వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులను ఉద్దేశించి మెట్ట వ్యవసాయంలో జిరాంజి కార్యక్రమాలు ద్వారా వర్షాధార మరియు భూ సంరక్షణ గురించి రైతులను అవగాహన కల్పించారు. అలాగే కె వి కె పనితీరు గురించి శాస్త్రవేత్తల ద్వారా శాస్త్రీయ సలహా మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు పాటించాలని ఆలా పాటించిన యెడల తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ చెనరాయుడు మరియు శాస్త్రవేత్తల బృందం, రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత

## సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండలాన్ని బాల్య వివాహాల రహిత మండలం గా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ఎంపీడీవో రవిప్రసాద్, తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ తో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. బాల్య వివాహాల వలన శారీరకంగా, మానసికంగా ఎన్నో రుగ్మతలు చోటు చేసుకుంటాయన్న విషయాన్ని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల కట్టడికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తాం..

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి, ఎంపీపీ పవిత్ర

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి, ఎంపీపీ పవిత్ర, మండల అభివృద్ధి అధికారి దాసానాయక్ అన్నారు.. గురువారం పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు... ముఖ్యఅతిథిగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు రెడ్డి, ఎంపీటీసీలు సభ్యులు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, కల్యం అనిత, తాసిల్దార్ శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏవో కృష్ణ కిషోర్ రెడ్డి, పరిపాలన అధికారి బలరాం రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, వైద్యాధికారిణి నాజ్ నిన్, సర్పంచులు, రాళ్ల తిమ్మారెడ్డి, కల్యం పుష్పావతి, సర్పంచ్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.







## రోడ్డు మీద తొందర కాదు.. భద్రత ముఖ్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని అధికారులు తెలిపారు. నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని పేర్కొంటూ, వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

## శ్రీ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమం విజయవంతం చేయండి

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ మసూద్ స్వామి కమ్యూనిటీ హాల్ నందు శ్రీ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంనకు శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎంపీడీఓ భాస్కర్ ,డిప్యూటీ ఎంపీడీఓ అక్బర్ ,విద్యుత్ శాఖ ఏఈ సుదర్శన్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి,ఆర్ఐ భాను,మెడికల్ సిబ్బంది మరియు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,దర్గా ముజావరీ దాదు,ఆయకట్టు మాజీ ఛైర్మేన్ నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శింగనమల మండల కేంద్రంలో వెలసిన శ్రీ మసూదు స్వామి ఉరుసు కార్యక్రమం ఈనెల 16, 17,18 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ



ఉరుసు కార్యక్రమంనకు కుల,మతాలకు అతీతంగా మరియు మసూదు స్వామి వారి భక్తాదులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని వారు కోరడమైనది. ఈ ఉరుసు కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు మరియు అన్ని పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు,మండల ప్రజలు సహాయ సహకారాలు అందించి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మసూద్ వలి ,అలీ భాష, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షలు వీరాంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ బోయ సురేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్ ,సురేష్, బోయ రాముడు,బాబా ఫక్రుద్దీన్ ,సలీంభాష,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో పాల్గొన్న అభిజ్ఞను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** గత ఏడాది చిన్నారులకు కూడా అసెంబ్లీ అంటే ఏమిటి అక్కడ ఎలా సమస్యలు అడుగు తారు వాటికీ ముఖ్యమంత్రి, సంబంధిత శాఖల మంత్రులు ఎలాంటి సమాధానాలు ఇస్తారో తెలుసుకునేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీకి కళ్యాణదుర్గం నుంచి ఎన్నికైన తలారి అభిజ్ఞ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హెూదాలో ప్రసంగించడం చాలా బాగుందని ప్రశాంసిస్తూ చిన్నారిని ఘనంగా గురువారం ప్రజావేదికలో సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా





## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు, కూటమి నేతలు..

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** రైతుల సంక్షమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని, రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని తెదేపా నాయకులు విజయ భాస్కర్, దేవినేని పురుషోత్తం, కె. జె కుళ్లాయప్ప, మాదినేని రామాంజనేయులు, బిజెపి నాయకులు మాదినేని లక్ష్మనారాయణ తెలిపారు. గురువారం ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ లో కొందుల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ఎస్ .మహబూబ్ బాషా, ఏడిఏ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో కూటమి నేతలు లాంచనంగా ప్రారంభించారు. రైతులు పండించిన కంది దిగుబడులను నాఫెడ్, మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధర రూ 8000 తో కొనుగోలు చూస్తున్నట్లు తెలిపారు. ఈ పంట నమోదు ఆధారంగా కొనుగోలు జరుగుతాయని, 12 శాతం తేమ తప్పనిసరి అని సూచించారు. రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకున్న ప్రతి రైతు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశముందని చెప్పారు. తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఏడిఏ ఎస్. సత్యనారాయణ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలు చెల్లింపులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, ఏఈఓ వెంకటనారాయణ, కేంద్రం నిర్వాహకులు ఈశ్వరయ్య, తెదేపా మోపిడి గోవిందు, ఏళ్ల తిమ్మప్ప, ఎర్రగుంట్ల వెంకటేశులు, సుంకు రత్నమ్మ, రామకృష్ణ, నరేష్, సి సుంకన్న, ఈడిగ జగదీష్, శంకర సుదర్శన్, వరప్రసాద్, చాబాల ఎర్రి స్వామి, మీనుగ రామాంజనేయులు, పాతపేట గోవిందు , నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



జీవనం మందులాగే సాగించండి. అంటూ మభ్య పెట్టాడు. కొద్దిరోజులుగా సాగినవి వ్యవహారం కొండ వైపుకు రావద్దండి మీరు అంటూ మాటల దాడి చేశాడు. గ్రానైట్ తీసిన తర్వాత వేస్ట్ పదార్థాన్ని సైతం గతంలో ఒక ట్రాక్టర్ కు 300 గ్రానైట్ వ్యాపారికి చెల్లించేవాళ్ళు . అయితే ఇప్పుడు కరాకండిగా మీరు నా కొండ వైపు కన్నెత్తి చూడొద్దని అంటూ ఆ వ్యాపారిహుకం జారీ చేశాడు. స్థానిక వనరుల సైతం కార్పొరేట్ గ్రానైట్ వ్యాపారులు దోచుకుపోతుంటే... స్థానికులకు చెందాల్సిన ప్రకృతి సంపదను కూడా వాళ్లు కకావికలం చేస్తున్నారు. సీన్ కట్ చేస్తే నేను అధికార పార్టీకి చెందిన వాడిని మీ పైనే కేసు పెడతా అంటూ పోలీస్ స్టేషన్లో గ్రానైట్ వ్యాపారి ఫిర్యాదు చేశాడు. లీజుకు సంబంధించిన పత్రాలను తీసుకురమ్మని సీఐ పుల్లయ్య ఆదేశించారు. అయితే గ్రానైట్ వ్యాపారి ప్రస్తుతం నేను అందుబాటులో లేను అంటూ కాలయాపన చేశాడు. అసలు ఆ గ్రానైట్ వ్యాపారికి లీజు పర్మిషన్ లేదంటు ఆరోపిస్తున్నారు. గ్రానైట్ క్వారీ వద్ద మా సంపద మాకే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. అనంతరం బయన్నపేట వాసులందరూ కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇంటి వద్దకు సమస్యను తెలియజేపేందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల శ్రీనివాసులు,పటేల్ బూసి, రామంజి,ఈశ్వరయ్య,నరేష్, వినయ్, దుర్గాప్రసాద్, రమణమ్మ, రమాదేవి, లక్ష్మదేవి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అనంత మార్కెట్ యార్డ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం..





### జనసేన జిల్లా అధ్యక్షలు.. అహుడ చైర్మన్ టి సి వరుణ్ పిలుపు మేరకు భారీగా కదిలిన జనసైనికులు...

### అంబేద్కర్ ఫ్లైఓవర్ నుండి భారీ బైక్, ఆటో ర్యాలీ..

### జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టీసి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ మార్మోగిన నినాదాలు...

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం మార్కెట్ యార్డ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జనసేన జిల్లా అధ్యక్షలు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ పిలుపు మేరకు జనసైనికులు భారీగా తరలివచ్చారు. అనంతపురం రాంనగర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి భారీ బైక్, ఆటో ర్యాలీగా మార్కెట్ యార్డుకు తరలి వెళ్లారు. జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టి సి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మార్మోగించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా అహుడా చైర్మన్ టిసి వరుణ్, అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మనారాయణ హాజరయ్యారు. ముందుగా నూతన చైర్పర్సన్ బల్ల పల్లవి, వైస్ చైర్పర్సన్ అర్షదుల్లా లకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. అనంత మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం బాటలు వేస్తుందని అభిలాషించారు. రైతు సంక్షమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పం నెరవేరే విధంగా నూతన కార్యవర్గం అన్నదాతలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా జనసేన తరఫున డైరెక్టర్లుగా నియమితులైన అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, లకు వరుణ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సోమలాపురంలో రాజు ముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో గురువారం మండలంలోని సోమలాపురం గ్రామపంచాయతీ నందు 530రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలుపంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి ఈరోజు రైతులు సమక్షంలో పట్టాదారు పాసు



పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాటిల్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున సింగల్ విండో అధ్యక్షుడు శంకర్ గ్రామ అధ్యక్షుడు బసవరాజు,మాజీ ఎంపీటీసీ భీమ లింగ మాజీ కన్వీనర్ లు అంగడి రాజశేఖర మకాశి వెంకటేశులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు గ్రామ రైతులు వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



## పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రత మాసోత్సవాలపై అవగాహన

**కదిరి, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ అధికారులు ఆర్టీవో జే. శ్రీనివాసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డీఎస్ఎం వరప్రసాద్ బాబు హాజరయ్యారు. ఆర్టీవో జే .శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడుపుతూ ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు. డీఎస్ఎం వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్డుపైన వాహనాలు నడుపుతూ ఉన్నప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ గురించి , హెల్మెట్ లేకుండా టు వీలర్ వాహనం నడపరాదు అని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనం నడపరాదు అని రోడ్డు పైన వెళ్ళిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ మాసోత్సవాలు భాగం గా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే .రమా విభాగాధిపతులు పి భాస్కర్, మహబూబ్ బాషా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భూ హక్కుల భద్రతపై కూటమి ప్రభుత్వానిదే బాధ్యత

### కొత్తచెరువు మండలం ఎర్రబల్లి పంచాయతీలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి



**కొత్త చెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం ఎర్రబల్లి పంచాయతీ లో రైతుల భూమికి పూర్తిహక్కులు కల్పించి వాటికి భద్రత కల్పించేందుకే ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. కొత్తచెరువు మండలం ఎర్రబెల్లి పంచాయతీలోని పకీరప్ప పల్లి లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న తెలిపారు. పరిశ్రమలు రాక వల్ల రాష్ట్ర ఆదాయం పెరగడమే కాకుండా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి లభిస్తాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ మనభూమి మన భద్రత కార్యక్రమంతో రైతులకు సంబంధించిన భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం వాటి



పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం పూర్తిస్థాయిలో ప్రజల వద్దకు వచ్చి పనిచేస్తుందని తెలిపారు. అనంతరం 157 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాగా వీటిలో పలువురు రైతులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల తహసిల్దార్ రామాంజనేయులు, మండల టిడిపి కన్వీనర్ వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సాలక్క గారి శ్రీనివాసులు ,జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,సర్పంచ్ కేశప్ప, టీడీపీ యువ నేత హర్ష ,డీలర్ నాగరాజు, జనసేన నాయకులు నారాయణస్వామి , జెసిబి చలపతి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అన్నారు. గురువారం సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని, ప్రభుత్వ రాజముద్ర తో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల పారదర్శకత ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకాలు ఉండటం వల్ల రైతులు ప్రభుత్వ పథకాలు సులభంగా పొందగలుగుతారు తెలిపారు. భూముల కొనుగోలు, విక్రయాల్లో సర్వే నిర్వహించి, పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు. అనంతరం సోమందేపల్లి లో మండల తహశీల్దార్ కార్యాలయం పరిశీలించిన, కార్యాలయం నిర్వహణ సిబ్బంది పనితీరు



మెరుగుపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, తహశీల్దార్ మారుతి, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి గీతమ్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వేమన జయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి గ్రామంలో జనవరి 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాకవి యోగివేమన జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జయంతి నిర్వహణ ఏర్పాట్లను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కటారు పల్లి నందు వేమన సమాధిని దర్శించుకుని, ఈనెల 19వ తేదీ నిర్వహించబోయే జయంతి ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి స్థానిక నాయకులు, మండల అధికారుల ఆధ్వర్యంలో పరిశీలించి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కవి యోగి వేమన జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా రాష్ట్రంలో నలుమూలల నుంచి ప్రజలందరూ కుల,మతాలకతీతంగా జయంతి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సంద ర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, జనసేన మండల కన్వీనర్ రవీంద్ర నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హేమంత్ రెడ్డి ,బూత్ కన్వీనర్ నరసింహులు (చిన్నోడు), దొనకొండ ఆనంద్, అక్రమ్ భాష, ఐ టిడిపి కో కన్వీనర్ నాగరాజు, శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి వనరుల అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్:** ఉమ్మడి వనరులు పునరుద్ధరణ, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలలో భాగంగా గురువారం కదిరి వెలుగు సి.ఎల్. ఆర్ సి నందు, అరు మండలాల ఉపాధి హామీ సిబ్బందికి డ్వామా పీడీ, సీఈఓ శివశంకర్, ఆర్డీవో వివిఎస్ శర్మ అధ్యక్షతన జిల్లాలోస్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి పై ఒక రోజు వర్క్ షాప్ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఐటిసి, వై డి ఓ, సర్డ్ సంస్థ వారి అనుసంధానంతో వై డి ఓ పిడి క్రిష్ణ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కదిరి నల్లమాడ,ఓబులదేవరచెరువు, తనకల్లు, నల్లచెరువు, నంబులపూలకుంట మండలాల సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాలలో గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025-26 సంవత్సరం కు సంబంధించిన వర్క్ ప్లానింగ్ లో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లో పొందుపరిచిన వర్క్స్ పొందుపరచడం సమావేశంలో చర్చించడం జరిగింది. ఉమ్మడి వనరుల అభివృద్ధి, సంరక్షణ ప్రస్తుతం ఎంతో అవసరమని ప్రకృతిలో అనేక మార్పులు సంభవించుకుంటున్న సందర్భంగా ప్రకృతిని రక్షంచుకొని జీవ జాతిని రక్షంచుకోవాలని అవసరం ఎంతైనా ఉందని జడ్పీసీఈఓ జి శివశంకర్ తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆరు మండలాల ఉమ్మడి వనరుల్లో నిర్వహించినటువంటి అభివృద్ధి కార్యక్రమాల పైన సమగ్ర సమాచారం డీటెయిల్స్ రిపోర్ట్ ఉపాధి సిబ్బం దికి తెలియపరిచి సంబంధిత ఎన్ఆ ర్ఎం వర్క్స్ వివరాలు వారికి తెలియప రిచారు. ప్రాజెక్టు అమలలో భాగంగా జిల్లా స్థాయిలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్లాంటేషన్ మేనేజర్ వెంకట ప్ప తెలియజేశారు. కదిరి ఆర్ డి ఓ వివిఎస్ శర్మ మాట్లాడుతూ ఉమ్మడి వనరుల సంరక్షణ




అభివృద్ధి ఎంతో అవసరమని ఇందుకు గాను ఐ టి సి శాడ్స్ సంస్థ ప్రాజెక్టు ఇంప్లి మెంటేషన్ కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని ఉపాధి హామీ పథకం అనుసంధానంతో కార్యక్రమాన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వై.డి.ఓ పి.డి కృష్ణ మాట్లాడుతూ ఎం.ఓ.ఈ, ఐటీసీ ఆక్టివిటీస్, గవర్నమెంట్ అగ్రిమెంట్, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ పైన ఉపాయం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వై.డి.ఓ పి.ఎం పి.ఎస్ నాయుడు మాట్లాడుతూ కామన్స్ పిపిటి, ఉపాధి హామీ సిబ్బంది ఇన్వాల్వ్మెంట్, జీవనోపాదుల మీద శిక్షణను ఇచ్చారు. ఉమ్మడి అభివృద్ధి కార్యక్రమం ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ పి.క్రాంతి మాట్లాడుతూ ఆరు మండలాలకు సంబంధించిన డీటెయిల్స్ ప్రాజెక్టు రిపోర్ట్ వివరించి, ఇప్పటివరకు చేసిన ఎన్ఆర్ఎం వర్క్స్, అభివృద్ధి కార్యక్రమాల పైన చర్చ గోష్ఠి నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.క్రాంతి,ప్లాంటేషన్ మేనేజర్ వెంకటప్ప,వాటర్ షెడ్ పిఓ రవీంద్రారెడ్డి,తలుపుల ఎంపీడీవో నసీమా, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన,ఆరు మండలాల ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, అసలు, సార్డ్స్ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా కమ్యూనిటీ ఆర్గనైజర్ విశ్వేశ్వర,అనంతపురం జిల్లా కమ్యూనిటీ ఆర్గనైజర్ రంగారెడ్డి, సి ఆర్ పి గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 11న అనంతలో వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతి

### -జిల్లా బీసీ సంక్షమ శాఖ డిడి కుష్బూ కొరారి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాన్ని ఈనెల 11న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షమ శాఖ డిడి కుష్బూ కొరారి గురువారం ఒక ప్రోగ్రాం లో తెలిపారు. రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవానికి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని అధికారులు, అనధికారులు, వడ్డెర కుల సంఘం నాయకులు రాష్ట్రస్థాయి ఉత్సవానికి ఈ జయంతి ఉత్సవానికి తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## 11న చౌడేశ్వరీదేవి జ్యోతుల మహోత్సవం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని నేసేపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ దేవి “నవ జ్యోతుల” మహోత్సవ కార్యక్రమం 11 వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శిరిమాళు కృష్ణమూర్తి, పూడూరు హనుమంతు, కండే శివప్ప గురువారం తెలిపారు. ప్రతి ఏటా పుష్యమాసం బహుళ సప్తమి రోజున చౌడేశ్వరీ దేవి జాతర నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. 11వ తేదీన పట్టణంలో జ్యోతులతో ఊరేగింపు



నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కుబడి ఉన్న భక్తులకు నోటికి శస్త్రాలు వేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు జ్యోతుల మహోత్సవంలో అశేషంగా పాల్గొని, అమ్మవారి కృపను పొందాలని ఆలయ కమిటీ సభ్యులతో పాటు తొగటవీరక్షత్రియ సంఘం, యువజన సంఘం, విద్యాసంక్షమ సంఘం సభ్యులు కోరారు.

# ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**
**క్వింటాల్ రూ.8వేలతో కొనుగోలు చేస్తున్నామన్న సునీత**
**గిట్టుబాటు ధరలు లేకుండా రైతు నష్టపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్న సునీత**





**రామగిరి మేజర్ న్యూస్** రైతులకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు అదుకుంటున్నారని.. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ వ్యవసాయశాఖల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేరుశెనగకు అంతర పంటగా, ప్రత్యామ్నాయ పంటగా జిల్లాలో కంది పెద్ద ఎత్తున సాగు చేశారన్నారు. అయితే ఈసారి మార్కెట్లో ధరలు తగ్గడం వలన ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది మండలంలో 8,044 ఎకరాలు కంది పంట సాగు చేయగా.. ఇప్పటి వరకు 298మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరందరి వద్ద నుంచి ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది ధర రూ.7550 ఉండగా..ఇప్పుడు రూ.8044లతో కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా కందిని సేకరిస్తున్నట్టు తెలిపారు. అధికారులు సూచించిన విధంగా కందిని రైతులు సిద్ధం చేసుకుని తీసుకురావాలన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు ఎక్కడా పంట నష్టపోకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే అనేక రకాల పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేసినట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ సుధాకర్ సత్యసాయి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు సింగల్ విండో అధ్యక్షుడు ముత్యాలు ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు టిడిపి యువ నాయకుడు కుంటిమద్ది మారుతీ ప్రసాద్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు పేపర్ శ్రీనివాసులు పూజారి అక్కులప్ప వడ్డే నాగరాజు డీలర్ నరసయ్య పేరూరు శ్రీనివాసులు సింగల్ విండో డైరెక్టర్ వై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**.ముగ్గుల పోటీల్లో మెరిసిన విద్యార్థినులు**
**- హరిదాసు వేషధారణలతో అలరించిన చిన్నారులు**







చెన్నె కొత్తపల్లి: మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులకు ముగ్గుల పోటీలు, సంప్రదాయ వేషధారణ పోటీలను పాఠశాల యాజమాన్యం నిర్వహించింది.

**ముగ్గుల పోటీల్లో విద్యార్థుల సృజనాత్మకత**

పాఠశాల ఆవరణ అంతా రంగురంగుల ముగ్గులతో కనువిందు చేసింది. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, రకరకాల డిజైన్లతో, రంగులతో కూడిన రంగవల్లులు తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలు పెట్టి, పూలతో అలంకరించి ముగ్గుల ప్రాధాన్యతను చాటిచెప్పారు.

**హరిదాసు వేషధారణ - ప్రత్యేక ఆకర్షణ:**

చిన్నారులు హరిదాసు వేషధారణలో "హరిలో రంగ హరి" అంటూ కీర్తనలు పాడుతూ అందరినీ అలరించారు. అలాగే రైతులు, పల్లె పడుచులు వేషధారణల్లో విద్యార్థులు మెరిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులకు మన పూర్వీకుల ఆచారాలను, పండుగల విశిష్టతను తెలియజేయడానికే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోగి మంటలు వేసి వేడుకను ప్రారంభించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. సంక్రాంతి పాటలకు విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద పాల్గొన్నారు.

# బిజెపిలోకి భారీ చేరికలు

**కండువా కప్పి ఆహ్వానించిన హరీష్ బాబు**



బత్తలపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంటాపురం గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు జాస్తి నాగేంద్రబాబు గురువారం భారతీయ జనతా పార్టీ లో చేరారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, ధర్మవరం నియోజకవర్గ మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబుఆధ్వర్యంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగేంద్రబాబుకు హరీష్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్రవ్యాప్తంగా యువత, మేధావులు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. నాగేంద్రబాబు రాకతో గంటాపురం గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసత్యసాయి జిల్లా జూనియర్, సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక పోటీలు

**- హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు బి సూర్యప్రకాష్**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 11వ తేదీ (11.01.2026) ఆదివారం ఉదయం 9 గంటలకు ధర్మవరం హైస్కూల్ గ్రౌండ్ నందు సత్యసాయి జిల్లా జూనియర్, సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపికలు జరుగునని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ శ్రీసత్యసాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి సూర్యప్రకాష్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలలో పాల్గొనబోవు జూనియర్ క్రీడాకారులు 01-01-2007 తరువాత జన్మించి ఉండాలని, సబ్ జూనియర్ క్రీడాకారులు 01-01-2010 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. ఎంపికలకు హాజరగు క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలియజేసారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# యోగి వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం అందజేత



గోరంట్ల, మేజర్ న్యూస్ : వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కోసం రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సంఘం వారు అక్షరాల ఐదులక్షల రూపాయలు విరాళం అందించారు. రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సంఘం వారికి పేరుపేరునా గోరంట్ల రెడ్డి సంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## సిసి కెమెరాలు సామాగ్రి అందజేసిన జ్యువలరీ వర్క్స్ అసోసియేషన్



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన జ్యువలరీ మరియు వర్క్స్ అసోసియేషన్ వారు సిసి కెమెరాలు టివి ఇతర సామాగ్రిని సిఐ బోయ శేఖర్ కు అందజేశారు. సుమారు 2లక్షలు విలువ జేసే 8సిసి కెమారాలు వాటికి సంబందించిన టివి, హార్డ్ డిస్కు లు సీఐ శేఖర్ అందజేయగా వారిని ప్రజల సంక్షమం కోసం అసోసియేషన్ వారు పాటుపడడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ రామచంద్ర, సత్యసాయి జిల్లా జ్యువలరీ అధ్యక్షులు రామాంజనేయులు, గోరంట్ల జ్యువలరీ అధ్యక్షులు శివకుమార్, ఉప అధ్యక్షులు రాఘవచారి మనోహర్, సెక్రటరీ శ్రీధర్, బాబులాల్, గౌరవ అధ్యక్షులు ఆవుల చారి, అరవింద్ రాజా, జ్యువలరీ ఎజమానులు శ్రీధర్, హరి, సుదర్శన్, నవీన్, మణికంఠ, కేశవ, సుఖదేవ్, సునీల్, రాజా, బాలాజీ, రఫీ, శ్రీనివాసులు, పాల్గుణ పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా తొగట రవిశంకర్



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తొగట రవిశంకర్ కు ఐటి సెల్ కన్వీనర్ గా ఎన్నికైన సురేష్ కు బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు కేఈ పవన్ మాట్లాడుతూ బిజెపి పార్టీ వీరి సేవలను గుర్తించిందన్నారు. ఓబీసీ విభాగముగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తోగట రవిశంకర్ తెలుపుతూ పార్టీ గుర్తించి నాకు ఓబీసీ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కి ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ కు ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం నుంచి ఈ బాధ్యత అప్పగించినందుకు శాయశక్తుల కృషి చేసి బిజెపి పార్టీ మండల వ్యాప్తంగా బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి, లింగమయ్య, గంగాధర, మహాదేవ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి చెరువు పల్లిలో రూ.32లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణంకు భూమి పూజ



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డి చెరువు పల్లిలో రూ.32లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణానికి స్థానిక అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. మండల అభివృద్ధి అధికారిణి (ఎంపీడీఓ) కమలాభాయ్, టిడిపి మండల కన్వీనర్ గుత్త బాలకృష్ణ చౌదరి, నేత్రుత్వంలో రెడ్డి చెరువుపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో 32 లక్షలతో పంచాయతీ భవన పనులకు భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమర్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్, రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్, వడిగేపల్లి సర్పంచ్ నరసింహామూర్తి, బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోస్, కురబ మల్లిఖార్జున, బీజేపీ కన్వీనర్ మేధార శ్రీనివాసులు, ప్రతాప్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ రోహిత్, మాజీ ఎంపీటీసీ రామాంజినేయులు, ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆర్సి పల్లి గంగిరెడ్డి, బి మదన్మోహన్, జీ నాగభూషణ్, యోగేశ్వర్, ఈరప్ప, జీ చలపతి, చంద్రప్ప, చలపతి, చౌడప్ప, రామచంద్ర, వెంకట్రాముడు, రామాంజి, ఈశ్వరప్ప, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కోర్టుకు..

# బాంబు బెదిరింపు మెయిల్

### ఆర్టీఎక్స్ బాంబులు పెట్టాం..రిమోట్‌తో పేలుస్తాం..!!

### అనంతపురంలో కలకలం.. కోర్టు ఖాళీ, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు.





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కోర్టుకు అజ్ఞాత వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు మెయిల్ రావడం తీవ్ర సంచలనం సృష్టించింది. కోర్టు ప్రాంగణంలో ఆర్టీఎక్స్ బాంబులు పెట్టి, రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చేస్తామంటూ వచ్చిన మెయిల్‌తో జిల్లా కేంద్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గురువారం మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో బాంబులు పేలుస్తామంటూ మెయిల్‌లో హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మెయిల్ బుధవారం రాత్రి జిల్లా కోర్టు అధికారులకు అందినట్లు సమాచారం. "త్తామ్ మహమ్మదు పేరుతో వచ్చిన ఈ మెయిల్‌లో కోర్టు ప్రాంగణంలో మూడు ఆర్టీఎక్స్ బాంబులు అమర్చినట్లు పేర్కొన్నారు. అవి ఏవైనా కారణాలతో పేలకపోతే, తమ బృంద సభ్యులు కోర్టులోకి ప్రవేశించి దాడులు చేసి పేలుస్తారంటూ బెదిరింపులు చేశారు. పోలీసుల హడావిడి , కోర్టు ఖాళీ మెయిల్‌ను చూసిన వెంటనే జిల్లా కోర్టు అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అనంతపురం టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్, ఎస్ఐలు, ఇతర అధికారులు హుటాహుటిన కోర్టుకు చేరుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి చెందిన డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ బృందాలు కోర్టు ప్రాంగణంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి.జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు ఆదేశాల మేరకు, కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేయించారు. సీఐ శ్రీకాంత్ యాదవ్ మైక్ ద్వారా "కోర్టు ప్రాంగణంలో ఎవరూ ఉండకూడదు" అని ప్రకటించడంతో లాయర్లు, కోర్టు సిబ్బంది, వాదీఉప్రతివాదులు బయటకు వెళ్లిపోయారు.



### తనిఖీల అనంతరం ఊపిరిపీల్చుకున్న అధికారులు

సుమారు మూడు గంటలకుపైగా సాగిన క్షణ్ణమైన తనిఖీల్లో ఎలాంటి బాంబులు లభించలేదు. దీంతో లాయర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఇలాంటి బెదిరింపు మెయిల్ రావడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

### పలు జిల్లాలకు ఇలాంటి మెయిల్స్?

అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు కూడా ఇదే తరహా బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు సమాచారం. దీనిపై సైబర్ నిపుణుల సహాయంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు, ఐపీ అడ్రస్ ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

### భద్రత కట్టుదిట్టం

ఈ ఘటన నేపథ్యంలో జిల్లా కోర్టు పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కోర్టు సముదాయంతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీని పెంచారు.

### జిల్లాలోని ప్రభుత్వ సంక్షమ పాఠశాలల్లో

# విద్యా ప్రమాణాలు పెరగాలి

### జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ సమీక్ష



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షమ (ఎంపీజె) స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెరిగేలా బాధ్యతా యుతంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజి ఆర్ఎస్ హాల్లో.. జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బి బి సి సంక్షమ (ఎంపీజే) స్కూళ్ల నిర్వహణపై జేసీ అధ్యక్షతన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, పాఠ్య బోధన స్థాయి, హాజరు నమోదు, భద్రతా చర్యలు, పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తగ్గకుండా పర్యవేక్షణ పెంచాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. అలాగే కేజీబీవీ లతో పాటు ఎంపిజే, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధంగా తరచుగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి లోపాలు కనిపించిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో డీఈవో కిష్టప్ప, కేజీబీవీ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, బీసీ సంక్షమ శాఖ అధికారి జి. రాజేంద్ర కుమార్ రెడ్డి, సంబంధిత ఎంఈఓలు, వసతి గృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చే ఆవిష్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఉద్యోగులకు నూతన సంవత్సర, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ భాస్కర్ రెడ్డి, కదిరి తాలూకా అధ్యక్షులు రాయసం హరిప్రసాద్, తాలూకా కార్యదర్శి డి.సుధాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** ప్రజలకు అందిస్తున్న సేవల్లో పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. బుక్కపట్నం మండలంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, దస్త్రాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురవుతున్న సమస్యలు, ఆలస్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దస్త్రాల పరిశీలనలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అనవసరంగా కార్యాల చుట్టూ తిరగకుండా, నిర్ణీత కాలపరిమితిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, మధ్యవర్తుల జోక్యం లేకుండా ప్రజలకు నేరుగా సేవలు అందించాలని కూడా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల సక్రమ భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భార్య పై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసిన నిందితుడిని అరెస్ట్



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం లోని భీముని పల్లి గ్రామంలో ఈనెల 4వ తేదీన జక్కిరెడ్డి మాధవి అనే మహిళపై భర్త జక్కిరెడ్డి చిన్న ఈశ్వర్ రెడ్డి కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు లో భాగంగా ముద్దాయి గురించి పోలీసులకు రాబడిన సమాచారం మేరకు నిన్నటి దినం భీముని పల్లి గ్రామంలో అతని ఇంటి వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి భార్యను పొడవడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

### మామిడి తోటల రైతులకు అవగాహన కార్యక్రమం



**తలుపుల, మేజర్ న్యూస్:** జిల్లాలోనే అధిక విస్తర్ణంలో మామిడి సాగుచేస్తున్నటు వంటి తలుపుల మండ లంలో గురువారం ధనుకా కంపెనీ వారు మామిడి అవగా హన సదస్సు నిర్వ హించారు. ధనుక కంపెనీ అధికారులు మామిడి పంట సాగు లో ఆశించేటువంటి కీటకాలు, తెగుళ్ల గురించితెలియజేసారు. తేనెమంచి పురుగ్, త్రిప్స్ కు వాటి నివారణకు డిసైడ్ అనే మందును లీటరు నిటి కి1.0గ్రాములు ,అదేవిధంగా పూతను నమి లి తినేటువంటి పురు గుల కోసం లానేవో అనే మందుని లీటర్ నిటికీ 1 ఎం.ఎల్ చొప్పున పిచికారిచేసుకోవాలని సూచించారు.తెగుళ్ల విషయానికొస్తే మచ్చ తెగులు, బూడిద, బూజు తెగులు వాటి నివారణకు జెనెట్ అనే మందును లీటర్ నేటికీ 1.0 ఎమ్మెల్ చొప్పున పిచికారి చేయాలి.ఉధృతిఎక్కువగా ఉన్నప్పుడు నిసోడియం అనే మందును లీటర్ నీటికి 0.5 ఎం ఎల్చొప్పున పిచికారి అధికంగా పూత రావడానికి, మ్యాక్సీల్ అనే మందును లీటర్ నీటికి 2 ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలి అని తెలియజేసారు. మామిడిపంట సాగులో రైతులకు ఉన్న సందేహాలను శాస్త్రవేత్త నివృత్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో కంపెనీ శాస్త్రవేత్త అయిన రుబీనా, స్థానిక డీలర్ సాయి కిరణ్ , కంపెనీ ప్రతినిధులు మోహన్, సురేంద్ర పాల్గొన్నారు.

### రెడ్డిపల్లి గ్రామవాసి కొత్తచెరువులో మృతి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం పురుషోత్తం (33) సత్య సాయి జిల్లాలో కొత్త చెరువులో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు పురుషోత్తం పుట్టపర్తి సత్య సాయిబాబా సన్నిధిలో ఎస్బీఐ బ్యాంకు ఏటీఎం కార్యాలయం వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకుని గురువారం ఉదయం తమ కుటుంబ సభ్యులకు చెందిన వారు హిందూపురం నుంచి రెడ్డిపల్లి కు వస్తున్నారని హిందూపురం నుంచి కొత్తచెరువుకు బస్సులో రావడం జరిగిందని కొత్త చెరువులో బస్సు దిగి కదిరికి వెళ్లే బస్సు కోసం వేచి ఉండడం హిందూపురం నుంచి వచ్చిన వారితో కలిసి లగేజీ తీసుకొని కదిరికి వెళ్లే బస్సు సమీపానికి రావడం జరిగిందని అయితే కొంత లగేజ్ ఉండడంతో యువ తల వైపు నుంచి లగేజేను తీసుకొని మరో వైపుకు వస్తున్న తరుణంలో నిలబెట్టిన బస్సు ముందుకు కదిలి వెళ్ళుతుం డడంతో ఆత్రుతంగా పరిగెత్తడంతో కాలు జారి కింద పడిపోయి అపస్మారక స్మృతికి వెళ్లడంతో చుట్టుపక్కల ఉన్న ప్రయాణికులు గమనించి ఆసుపత్రికి తరలించారని, ఈలోగానే పురుషోత్తం మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం గా ఉంది. దీంతో రెడ్డిపల్లి గ్రామంలో పురుషోత్తం మృతి చెందిన విషయం తెలియడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలి

**వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ప్రణాళిక సిద్ధం చేయండి**
**గ్రామాలలో నీటి సమస్య రాకుండా అధికారులు చూసుకోవాలి**
**114చెరువులకు సంబంధించి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలి**
**సంవత్సరంలోపు స్వచ్ఛభారత్ ద్వారా టాయిలెట్ పూర్తి చేస్తాం**
**కొత్త రెవెన్యూ పాసు పుస్తకాలు రైతులకు అందించిన ఎమ్మెల్యే**
**15వ ఆర్థిక సంఘం నిధులతో సమస్యలు పరిష్కరించాలి ఎమ్మెల్యే సురేంద్రబాబు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని, వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజాదర్బాల్లో అన్ని శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. 114 చెరువులకు సంబంధించి ఎస్టిమేషన్ ఇరిగేషన్ అధికారులు సిద్ధం చేయాలన్నారు. వచ్చే సంవత్సరంలోపు స్వచ్ఛ భారత్ ద్వారా టాయిలెట్లను పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేయకుండా, ప్రజల సమస్యల పరిష్కారానికి ఖర్చు చేయాలన్నారు వచ్చే బడ్జెట్ కోసం నియోజకవర్గము నుంచి ప్రజలకు ఏవి అవసరమవుతాయో వాటిని తగిన ప్రణాళికలు అధికారులు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు మొద్దునిద్రవిడి ప్రజల అవసరాల నిమిత్తం అధికారులు పనిచేయాలన్నారు. కొన్ని గ్రామాలలో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యను అధికారులకు వివరించిన, నేటికీ పరిష్కరించలేదన్నారు.






ప్రజా సమస్యల పై అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా దర్బార్ గ్రీవెన్స్ లో అధికారులకు హెచ్చరించారు. అనంతరం రాజ ముద్రతో ముద్రించిన నూతన రెవెన్యూ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి ప్రజా సమస్యను పరి ష్కరిం చడమే పరమావధిక ఎమ్మె ల్యే సురేంద్రబాబు పని చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో వసంత బాబు, డీఎస్పీ రవిబాబు, డిఎం అండ్ హెచ్ ఓ ఇవి దేవి, తహాసిల్దార్లు, ఎంపీడీ వోలు విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల11న మహిళలకు ముగ్గుల పోటీలు

**బిజెంఎం జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీన ఉదయం 11గంటలకు మహిళల ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య తెలిపారు. గురువారం దగ్గుపాటి సౌభాగ్య విలేకరులతో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్, ఏపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎం నిషిదా రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల



రాజేష్ మార్గదర్శకంలో సంక్రాంతి సంబరాలు 2026 వేడుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని, వికసిత్ భారత్ థీమ్ తో వేసే ముగ్గులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య పిలుపునిచ్చారు.

# సంక్షేమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలి

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షమ (ఎంపీజె) స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బి బి సి సంక్షమ (ఎంపీజే) స్కూళ్ల నిర్వహణపై జేసీ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, పాఠ్యబోధన స్థాయి, హాజరు నమోదు, భద్రతా చర్యలు, పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తగ్గకుండా పర్యవేక్షణ పెంచాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. కేజీబీవీలతో పాటు ఎంపిజే మరియు గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధంగా తరచుగా తనిఖీలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి లోపాలు కనిపించినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అక్రమ మైనింగ్‌ను
# సీజ్ చేసిన అధికారులు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండలంలోని కొండుపల్లి గ్రామ సమీపంలో రమేష్ బాబు మైండ్స్ అండ్ మినరల్స్ గనిలో అక్రమంగా ఖనిజాన్ని తవ్వుతూ ఉండడంతో గురువారం భూగర్భ గనులశాఖ అధికారి టెక్నికల్ అసిస్టెంట్ వరప్రసాద్ రెడ్డి చీజ్ చేయడం జరిగింది అధికారులు తెలిపిన వివరాల మేరకు గని యజమాని రమేష్ బాబు సర్వే నంబర్ 319లా1 దీ1 28 ఎకరాల విస్తీర్ణంలో 6 ఎకరాల డోలమెంట్ ఖనిజం అనుమతులు పొందాడు అయితే కొన్ని రోజుల తర్వాత ప్రభుత్వం లీజును రద్దు పరచి ఆర్థిక అవసరాల నిమిత్తం ఇదే సర్వే నంబర్ లో 4 నాలుగు ఎకరాల భూమిని రామ సుబ్బారెడ్డికి కొన్ని షరతుల మేరకు విక్రయించాడు ఇది అదునుగా భావించిన గాజుల రమణ అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధముగా డోలమెంట్ ఖనిజాన్ని వెలికితీస్తూ అక్రమ మైనింగ్ చేపట్టకూడదని సంబంధిత శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినా పెడచెవిన పెట్టి లెక్క



చేయక అధికార పార్టీ ముఖ్య నాయకుల పేర్లు చెప్పుకొని ఇంతకాలం దందా కొనసాగించాడు గని యజమాని గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడంతో ఇందులోభాగంగా గురువారం పని ప్రదేశానికి వెళ్లి కొలతలు వేసి ఇందులో జరిగిన అక్రమ మైనింగ్ పై తగు చర్యలు చేపడతామని టెక్నికల్ అసిస్టెంట్ వరప్రసాద్ రెడ్డి తెలిపారు అక్కడ ఉన్న మిషనరీలు సీజ్ చేసి పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ కి తరలించారు ఈయన వెంట వీఆర్వో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయండి




**నార్పల మేజర్ న్యూస్** మండల పరిషత్ కార్యాలయం నందు అధ్యక్షులు బూసగాని నాగేశ్వరరావు, ఎంపీడీవో మమతా దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్పల మండలంలోని వివిధ రకాల పంటలు పెట్టి నష్టపోయిన రైతులను ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందించి రైతులను వెంటనే ఆదుకోవాలని అన్నారు అదేవిధంగా రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని బోరు బావులని రిపేరు చేయించి గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. నార్పల మేజర్ గ్రామపంచాయతీ నందు మరియు గ్రామాల్లోకుక్కలు కోతుల ఎక్కువగా ఉన్నాయి వెంటనే వాటిని పరిష్కారం చేసే విధంగా చూడాలన్నారు ప్రభుత్వ హాస్పిటల్ నందు డాక్టర్లు అందుబాటులో ఉండిప్రజలకు మెరుగైన వైద్య సేవలు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు రేషన్ డీలర్లు వికలాంగులకు వయసు పైబడిన వాళ్లకు నడవలేని వాళ్లకు రేషన్ బియ్యం ఇంటి దగ్గరికి వెళ్లి వారికి ఇచ్చే విధంగా చూడాలని అన్నారు అదేవిధంగాసర్పంచ్ సాకే రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. సర్వసభ్య సమావేశాలు సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని, తమ కాలపరిమితి ముగిసేలోగా రెవెన్యూ శాఖ అధికారులు తమ సమస్యల పరిష్కరించాలని, ఎంత మేరకు సమస్యల్ని పరిష్కరిస్తారో చూద్దామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాజారెడ్డి, గూగూడు సర్పంచ్ రమణకుమారి, డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రకాష్ రావు, మండల విద్యాధికారి కిష్టయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్న వీరస్వామి, విద్యుత్ శాఖ ఏఈ నీలకంఠ, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ జనార్ధన్, వివిద శాఖల అధికారులు.పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో బీజేపీలోకి పలువురు ప్రముఖుల చేరిక





**కుటుంబ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ**
**ప్రజల కోసం పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమే**
**- సంధి రెడ్డి శ్రీనివాసులు**
**ధర్మవరంలో ప్రజల విశ్వాసానికి ప్రతీకగా సత్యకుమార్ యాదవ్**
**ప్రజల తీర్పుతోనే ధర్మవరం అభివృద్ధి బాటలోకి -హరీష్ బాబు**
**ఈవీఎం విమర్శలు ఓటమి నిరాశ ఫలితం - హరీష్ బాబు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, ఎమ్.చెర్లోపల్లి గ్రామానికి చెందిన వెంకట చౌదరి , నల్ల బోయినపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి మరియు వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్రబృందం గురువారం బీజేపీలో చేరే కార్యక్రమాన్ని ఆర్కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. అంతకుముందు తాసిల్దార్ కార్యాలయం నుంచి వందలాదిమంది బిజెపి కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఈ ర్యాలీని ఆర్కే ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు , మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకులు, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన వెంకట చౌదరి , వెంకటేశ్వర రెడ్డి మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వానికి ఆకర్షితులై బీజేపీలో చేరడం అభినందనీయం. ఇది ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల విశ్వాసానికి ప్రతీక" అని అన్నారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో సాగిన దుర్వ్యవస్థ పాలనతో ప్రజలు విసిగిపోయారని, భూ కబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, వడ్డీ వ్యాపారాలు వంటి అన్యాయ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరారని అన్నారు. ఆ పరిస్థితుల్లో ప్రజలు సత్యకుమార్ యాదవ్‌ని గెలిపించి ధర్మవరాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకువచ్చారని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పీఏబీఆర్ కాలువ మరమ్మతులకు ?29 లక్షలు మంజూరు చేయించారని, పది రోజుల్లో తాడిమర్రి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే పీఏబీఆర్ ఉ హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల ద్వారా కొత్త లైన్ ఏర్పాటు చేసి అన్ని మండలాలకు నీరు అందించే చారిత్రాత్మక ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో చెరువుల పునరుద్ధరణ, సాగునీటి విస్తరణ, రైతులకు నీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా =ఋూ పథకం కింద రూ.56.58 కోట్లతో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయానికి 595 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, జలజీవన్ మిషన్ కింద రూ.43.1 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, వేసవిలో నీటి కొరత లేకుండా 39 బోర్లు తవ్వకం, జ=×ఖీ పథకం కింద రూ.140 కోట్ల విలువైన రోడ్ల ప్రతిపాదనలు, పల్లె పండుగ కింద బీటీ మరియు సీసీ రోడ్ల నిర్మాణాలు, ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో రూ.4 కోట్లతో డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు, ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి, పెండింగ్ గృహాలకు రూ.35.04 కోట్లు మంజూరు, పీఎం ఏవై 2.0 కింద 1252 కొత్త ఇళ్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.2.41 కోట్లు, హాస్టళ్ల అభివృద్ధి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 530 మందికి రూ.7.08 కోట్ల సహాయం, రైతుల కొరకు బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం, ధర్మవరం పట్టణంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల నమ్మకాన్ని సంపాదించిన నాయకుడు మంత్రి సత్యకుమార్ యాదవ్ ని హరీష్ బాబు అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ఈ దేశంలో చాలా పార్టీలు కేవలం తమ కుటుంబాల కోసమే పనిచేస్తాయని, కానీ దేశ ప్రజల కోసమే అంకితభావంతో పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నేపథ్యం ఒక పేదింటి బిడ్డదని, పేదల కష్టం పేదలకే తెలుసునని, అందుకే ఆయన ధర్మవరంలోని ప్రతి ఒక్కరి కష్టాన్ని అర్థం చేసుకుని పనిచేస్తున్నారని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సహాయం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించడం వంటి చర్యలు ఆయన పేదల పట్ల ఉన్న నిజమైన ప్రేమకు నిదర్శనమన్నారు. ఈ విధంగా ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల నమ్మకాన్ని సంపాదించిన నాయకుడు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారని సభలో అభిప్రాయపడ్డారు.

# మారెడ్డిపల్లిలో రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచి సర్వే పేరుతో రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు రాకుండా చేసిన రైతులకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన రైతులకు నూతనంగా మంజూరు చేసిన పట్టాదార్ పాసు పుస్తకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేసి పంపిణీ చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు యస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం మరెడ్డిపల్లి గ్రామంలో రీసర్వే కు సంబందించిన పాసు బుక్స్ మరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ ద్వారా ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన కొత్త పట్టాదార్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మండల కన్వీనర్ గుత్త బాలకృష్ణ చౌదరి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమర్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్, సినియర్ నాయకులు నరసింహాప్ప, బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోస్, కురబ మల్లికార్జున, బీజేపీ కన్వీనర్ మేధార శ్రీనివాసులు, ప్రతాప్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దళారుల బెడద లేకుండా నేరుగా కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు..

**రైతుల సంక్షమమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం..**
**సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప**



రామగిరి మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షమమే లక్ష్యంగా పనిచేస్తుందని రామగిరి సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప పేర్కొన్నారు. గురువారం రామగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హాజరయ్యారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు బిల్లే ముత్యాలప్ప పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని దళారుల బెడద లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను విక్రయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు, టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం : మారెప్ప



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ;;మాన వసేవే మాధవ సేవ అని, అన్నదానం మహాదానముతో సమానమని రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ నిర్వాహ కులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న దాన కార్యక్రమంలో ఈ సంవత్సరంలో దాదాపు 215 వ సారి నిర్వహించడం జరిగింది అన్నారు. నేడు ధర్మవరం చెందిన రూరల్ హెడ్ కానిస్టేబుల్ మారెప్ప వారి సహకారంతో వారి చేతులు మీదుగా,ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. అనంతరం సమాజ సేవకులు కేతా లోకేష్, వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతలు ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 120 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ధర్మవరాని కి చెందిన మారెప్ప వారి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పంపిణీ జరిగింది అని తెలిపారు. అనంతరం దాతలకు కేతా లోకేష్, కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ జమిందార్ మారెప్ప హాస్పిటల్ సిబ్బంది , ట్రస్టు సభ్యులు కేత లోకేష్, కన్నా వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత వైపు అడుగేస్తున్న గరిమేకలపల్లి..

**- సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలన్న**



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోంది. గురువారం రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఎల్ నారాయణ చౌదరి ఆదేశములతో రామగిరి మండలం ఎం సి పల్లె పంచాయతీ గరిమేకలపల్లి గ్రామంలో పంచాయతీ నిధులతో రోడ్లలోని కంపచెట్లు చెత్తచెదారముకాలువలడ్రైనేజీలు శుభ్రం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ మరియు రామగిరి మండలం సింగిల్ విండోఅధ్యక్షులు మంగాపురం ముత్యాలన్న, డీలర్ కెఆర్ ఆది శేషులు,రాధాకృష్ణ మీసాల సుబ్బరాయుడు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం రూరల్ ఎస్ఐను కలిసిన టీడీపీ నేతలు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ ని ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు . ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ తెలుగుదేశం నాయకుల సమక్షంలో ఎస్సై కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎస్ ఐ ను కలిసినవారిలో గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు,జిల్లా మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి విజయసారథి, విజయ్ చౌదరి,అమర సుధాకర్, రాజా నాయక్, బడన్నపల్లి రామాంజనేయులు భాస్కర్ రెడ్డి చిన్నూరు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## మీకు సీమ పౌరుషం వుంటే చంద్రబాబును నిలదీయండి

**-కూటమి నేతలపై కేతిరెడ్డి ఫైర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :రాయలసీమకు ఏదైనా చేశారంటే అది ఒక వైఎస్సార్ ఫ్యామిలీ మాత్రమే నని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను మాట్లాడిన మాటకు కట్టుబడి వున్నా అని, మాకు రాయలసీమ పౌరుసం వుంది, మీకు పౌరుషం వుంటే ఇక్కడ నుండి వెళ్లిన నిధులు తిరిగి తీసుకొని రాండి మనీ తాడిపత్రి ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ప్రభాకర్ రెడ్డిని అడుగుతున్న నీకు చేతనైతే అనంతపురం నుండి పోయిన ఎయిమ్స్ ను కర్నూల్ నుండి హైకోర్టును వెనక్కు తీసుకురండి అని సవాల్ విసిరారు. కడపలో స్టీల్ ప్లాంట్ ను కట్టించండి. నేను కాదు చెప్పింది, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలు, చంద్రబాబు తో నాలుగు గోడల మధ్య మాట్లాడి లిఫ్ట్ ఇరిగేషన్ ఆపినాను అని ఆపడం తప్పుకాదా, రాయలసీమకు మీరు చేసింది అన్యాయం కాదా అని కేతిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుతో మాట్లాడు ఎందుకు ఇలా చేసావు అని, లేదంటే మీరు రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు. ఇలాంటి విషయంలో మాట్లాడండి ఏ విషయంలో మాట్లాడుతారు, గెలుపు ఓటములు మామూలే, ఎవరెలా గెలిచి నారాన్నది అందరికి తెలుసునన్నారు. మన ప్రాంతానికి వచ్చిన వాటిని తిరిగి ఎలా వెళ్తాయ్ అని మండిపడ్డారు. నేను జిల్లేడు బండ ప్రాజెక్ట్ మా జగన్ రెడ్డి తో మాట్లాడి 7వందల 50 కోట్లు తీసుకోచ్చా, ఇప్పుడు వచ్చిన వారు ఎదో చేస్తామని అలాగే ఉంచారు ఎందుకు అని నిలదీశారు. మేము తెచ్చిన వాటిని చేయలేరు. రాయలసీమకు అన్యాయం జరుగిందని ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు జన్మిస్తూ ఏ బిడ్డ మరణించకూడదు..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్బిడ్డకు జన్మనిస్తూ ఏ తల్లి మరణించరాదని, పుట్టిన ఏ శిశువు మరణించరాదని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యస్ ఫై రోజా బేగం సూచించారు.గురువారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ పైరోజా బేగం అధ్యక్షతన జిల్లాలో గత నెలలో, సంభవించిన, మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్ డి పి ఎం ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ కే సురేష్ బాబు, పుట్టపర్తి ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ మంజువాణి , డాక్టర్ సునీల్ కుమార్ , డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మ , చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ముబసిర బేగం ,ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సులోచన, స్త్రీ శిశు సంక్షమ శాఖ సిడిపివోలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లాలో సంభవించిన ఒక మాతృ మరణము , 07 శిశుమరణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.తల్లి గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం తర్వాత లేదా ప్రసవ సమయంలో మరణించుటకు గల కారణాలను క్షణ్ణంగా వివరించారు. అవసరమైనటువంటి ఎటువంటి చర్యలు చేపట్టిన యెడల సదరు మాతృ మరణాన్ని నివారించ వచ్చును అని తెలిపారు. సంబంధిత వైద్యాధికారి పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా అంగన్వాడి కార్యకర్తలకు కమిటీ సూచించడమైనది ముమ్ముందు జిల్లా జిల్లాలో ఒక్క మాతృ మరణము కూడా సంభవించకుండా అవసరమైనటువంటి అన్ని చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం నిర్వహించిన 07 మంది పురిటి పిల్లల మరణాలపై సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్యులు మాట్లాడుతూ గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరీక్షలకు వచ్చినపుడు ఆరోగ్య విద్య తప్పనిసరిగా బోధించాలని అందులో భాగంగా ప్రసవానంతరం తల్లి బిడ్డకు పాలిచ్చే పద్ధతిని తెలియజేయాలని పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని వైద్యులు సూచించాలని,అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేయించుకోవాలని ఐరన్ సమృద్ధిగా కల ఆహార పదార్థాలను విరివిగా తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య, అంగన్వాడీ ,ఆశ కార్యకర్త క్షత్రస్థాయిలో పర్యటించి గృహ సందర్శనములు చేయు సమయమున ప్రతి గర్భవతికి మధుమేహము, అధిక రక్తపోటు తదితర జబ్బుల పట్ల తప్పనిసరిగా అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లోని పర్యవేక్షకులు అందరూ సమస్య ఆత్మక గర్భవతుల పట్ల చిత్తశుద్ధితో సురక్షత ప్రసవం జరుగునంతవరకు అవసరమైనటువంటి అవగాహన కార్యక్రమాలు, నిర్వహించాలని, ప్రసవానికి పది రోజుల ముందు నుండి పర్యవేక్షకులు సంబంధిత సమశ్యాత్మక గర్భవతికి లేదా కుటుంబ సభ్యులకు సమస్యాత్మక గర్భం గురించి , కాన్పు సమయంలో ఉత్పన్నమయ్యే ఇబ్బందులను గూర్చి క్షణ్ణంగా వివరించాలని అలాంటి గర్భవతికి తోడుగా స్త్రీ పర్యవేక్షకులు తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. , "జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు- జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదు" అను నినాదాన్ని అనుసరించి సిబ్బంది అందరూ తప్పనిసరిగా వారి స్థాయిలో అవసరమైన సేవలు అందించాలని సూచించారు.

# సమాజం, కుటుంబం పట్ల బాధ్యతతో మెలగాలి

**- విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడు ముఖ్యంగా నేటి యువతీయువకులు సమాజం మరియు కుటుంబం పట్ల బాధ్యతతో మెలగాలి అని, మన భారత సంస్కృతి మనకు పూర్వంనుండి అదే నేర్పుతున్నది అని ఉమ్మడి జిల్లాల విశ్వహిందూ పరిషత్ – భజరంగదల్ కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో విశ్వ హిందూ పరిషత్ – భజరంగదల్, శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన "నష విముక్త యువ భారత అభియాను కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ నేటి యువతీయువకులు మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు చాలా త్వరగా బానిసలై పోతున్నారని, ఇందుకు ఇటీవల జరిగిన చాలా సంఘటనలు ఒక ఉదాహరణగా నిలుస్తున్నాయి అని తెలిపారు. అలాగే ఇటీవల పోలీసు డిపార్ట్మెంట్ వారి తనిఖీల్లో ఉన్నత విద్య చదువుకుంటున్న లేదా చదువుకున్న విద్యార్థులే ఎక్కువగా ఉండటం చాలా బాధాకరమైన విషయం అని, మీరంతా చెడుదారిన పడకుండా తాము చేస్తున్న ఈ చిన్ని ప్రయత్నం సఫలం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, విశ్వ హిందూ పరిషత్ – భజరంగదల్ జిల్లా కార్యదర్శి మురళి మోహన్ రెడ్డి, భజరంగదల్ పట్టణ నాయకులు మురళి, కళాశాల అకడమిక్ ఇంచార్జి కృష్ణయ్య, భజరంగదల్ సభ్యులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 2.0తో గ్రామీణ సిసి రోడ్ల నిర్మాణానికి మహార్దశ

**-నాణ్యమైన రహదారులు నిర్మించండి - ఎంపీడీవో విజయలక్ష్మి**



రాప్తాడు మేజర్ న్యూస్ :గ్రామాల్లో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో గ్రామాలను అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎంపీడీవో విజయలక్ష్మ అన్నారు . గురువారం మండల పరిధిలోని అయ్యవారిపల్లి , గాండ్లపర్తి, కొత్తపల్లి గ్రామాల్లో 31 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలకి గురువారం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ఎన్ ఆర్ జి ఎస్ నిధులను గ్రామీణ ప్రాంతాలకు మంజూరు చేస్తుందని అన్నారు అదేవిధంగా గుత్తేదారులు నాణ్యమైన సిసి రహదారులు నిర్మించి అందుబాటులోకి త్వరగా తీసుకురావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో క్లస్టర్ సోమరం నారాయణస్వామి , సర్పంచులు నరేష్ , శశికళ , ఏపీ ఓ సావిత్రి ,ఫీల్డ్ అసిస్టెంట్లు శివ , వినోద్ కొత్తపల్లి మోహన్ రెడ్డి ,యూనిట్ ఇన్చార్జ్ నారాయణస్వామి , స్టోర్ డీలర్లు తెదేపా నాయకులు కార్యకర్తలు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సంక్రాంతి పండుగ సందర్భంగా అక్రమ కార్యకలాపాలపై అవగాహన

**తాడిమర్రి మండలంలో ఆటో మైక్ ద్వారా విస్తృత ప్రచారం**



తాడిమర్రి మేజర్ న్యూస్ :- సంక్రాంతి పండుగ సందర్భంగా తాడిమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో కోడిపందాలు, గ్యాంబ్లింగ్, మట్కా వంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో మైక్ ద్వారా ప్రజలకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, కోడిపందాలు, గ్యాంబ్లింగ్ మట్కా వంటి కార్యకలాపాలు చట్ట ప్రకారం నేరమని తెలిపారు. నూతన చట్టాల ప్రకారం ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారికి జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించబడతాయని స్పష్టం చేశారు. పండుగ వాతావరణాన్ని చెడగొట్టే ఈ రకమైన చర్యలకు పాల్పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే ఎక్కడైనా కోడిపందాలు, గ్యాంబ్లింగ్ లేదా మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే తాడిమర్రి ఎస్ ఐ కృష్ణవేణి తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇచ్చారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని, చట్టాన్ని గౌరవిస్తూ సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం అందించగా, పోలీసులు పండుగ రోజుల్లోనూ నిరంతరం నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రకాష్ పాల్గొన్నారు.

# రెడ్డికి రెడ్డే" భో మోసం"!

- అగ్రిమెంట్ చేసి నిండా మోసానికి ప్రయత్నాలు
- కోర్టులో వ్యాజ్యం భేఖాతరు చేస్తూ దౌర్జన్యం
- న్యాయం కోసం ప్రభుత్వ అధికారుల వైపుగా ఆ రెడ్డి ధీనంగా చూపులు
- ఇది అయ్యవారిపల్లిలో చోటు చేసుకుంటున్నా ఓ ఘటన



రాప్తాడు మేజర్ న్యూస్: రెడ్లంటే అప్పట్లో గ్రామాల్లో రాజులాంటివారు. వారిని నమ్ముకుని ఎన్నో కుటుంబాలు న్యాయం కోసం వారి గడప తొక్కేవారు. ఆ రెడ్ల కులస్తులు సైతం న్యాయం కోసం వచ్చే పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలిచేవారు. అంతటి చరిత్ర ఉన్న ఆ రెడ్డి కులస్తుల్లో .. రెడ్డికే రెడ్డి భో తిరకాసు పెట్టి తీర మోసం చేయాలని చూసిన ఓ సంఘటన ఇలా వెలుగులోకి ఆలస్యంగా వచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే.. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రైతు వెంకట్రామిరెడ్డి 2005 సంవత్సరంలో రాప్తాడు పొలం సర్వేనెంబర్ 415 లో 2.84 సెంట్ల భూమిని ఇదే గ్రామానికి చెందిన పెద్ద ఎర్రపరెడ్డి నుండి మొత్తం భూమిని లక్ష 15 వేల రూపాయలకు కొనడానికి అగ్రిమెంట్ చేసుకున్నాడు. అందులో భాగంగానే మొదటి దఫా 60వేలు నగదు పెద్ద ఎర్రవరెడ్డికి ఇచ్చి ఈ భూమిపైన రాప్తాడు కెనరా బ్యాంకులో 46 వేల రూపాయలు క్రాప్ లోను ఉండడంతో ఈ మొత్తాన్ని కూడా వెంకట్రామిరెడ్డి నగదుగా బ్యాంకులో కట్టి అగ్రిమెంట్ చేసుకున్నాడు. అప్పటినుండి వెంకట్రామిరెడ్డి ఈ భూమిలో సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అంతవరకు బాగానే ఉంది అయితే ఏమి పోయే కాలం వచ్చిందో ఏమో తెలియదు కానీ అగ్రిమెంట్ చేసి ఇచ్చిన ఆ రెడ్డి ఇప్పుడు రిజిస్ట్రేషన్ కు రాకుండా న్యాయబద్ధంగా ఉన్న మరో రెడ్డి అయిన వెంకట్రామిరెడ్డి కి ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పెడుతూ ఉండడమే విశేషం. ఈ క్రమంలో న్యాయం కోసం కోర్టును వెంకట్రామిరెడ్డి ఆశ్రయించాడు. ఈ పొలం విషయంపై ఇద్దరి మధ్య కోర్టులో వాదనలు నడుస్తున్నాయి ఈ క్రమంలో పెద్ద ఎర్రపరెడ్డి కొడుకు వినోద్ కుమార్ బుధవారం పొలంలోకి వచ్చి మేము పొలంలో ఎవరూ లేని సమయంలో సాగు చేసుకుంటున్న దానిమ్మ పంటను ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేశాడనీ బాధితుడు తల్లడిల్లుతూ ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిసింది. అయితే న్యాయబద్ధంగా ఉండాల్సిన అదే కులంలోని ఓ రెడ్డి అదే కులానికి చెందిన మరో రెడ్డికి మోసం చేస్తూ మొత్తం ఆ కులానికి అపకీర్తిని మూటగడుతున్నారని మరికొందరు రెడ్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా న్యాయ న్యాయాలను పరిశీలించి ప్రభుత్వ అధికారులు తనకు న్యాయం చేయాలని వెంకట్రాంరెడ్డి కోరుతున్నాడు.





## మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులు విద్యకు దూరం కాకుండా తల్లికి వందనం

### -ఎమ్మెల్యే సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మారుమూల ప్రాంతాల్లో ఏ ఒక్క విద్యార్థి కూడా డబ్బు లేదనో మరొక కారణంతో చదువుకు దూరం కాకూడదే ఉద్దేశ్యంతోనే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుతున్న అందరికి కూడా తల్లికి వందనం అందించి విద్యకు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో ఉన్న జ్ఞానభారతి పాఠశాల 35వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆర్డీఓ వసంత్ బాబు, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్, సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరీ కమిటీ మెంబర్ రామ్మోహన్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ భర్త సోమశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణల, పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు తో కలసి పాల్గొనగ పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ చిన్న వయసులోనే ఈ మారుమూల ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఇన్స్టిట్యూట్ గా తీర్చిదిద్దారు అంటే గొప్ప విషయమని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మీ చిన్నారుల పట్ల బాధ్యత తీసుకుని వారికి గురువుల పట్ల, సమాజంలో ఎలా ఉండాలి అనేది నేర్పాలని, వారిని దేశ భక్తితో పెంచి దేశానికి సేవా చేసే వ్యక్తులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.



## ఇరుముడితో శబరిమల బయలుదేరిన స్వాములు

**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలోని శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువుగట్టు దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం స్వాములకు ఇరుముడిని కట్టారు. ఈ కార్యక్రమంలో స్వాములు ఉదయం నుండి అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు పెద్ద స్వామి వారిచే చిన్న స్వాములకు ఇరుముడి కట్టి స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వాములు భక్తులు అందరూ శబరిమలై కి ఆలయం చుట్టూ ప్రతిచనులు గావించి స్వాములు శబరిమలైకి దర్శనానికి స్వాములు గీతాంజలి టెక్స్టైల్స్ సూర్యప్రకాష్ స్వామి, తనయుడు హెచ్ ఎల్ సి నాగప్ప స్వామి, సప్తగిరి హార్డ్వేర్ తిమ్మప్ప స్వామి, అంజలి, ఫోటో స్టూడియో మల్లీ స్వామి, ఇంకా ఇతరులు స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు.

## మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ.బి దేవి అధ్యక్షతన మాతా శిశు మరణాల సమీక్ష సమావేశం జరిగింది . ఈ సమావేశం లో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాలు మరియు రెండు మాతృ మరణాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతు క్షత్ర స్థాయిలో వైద్య సిబ్బంది మాతా శిశు సంరక్షణ పై తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. బాలింత సంరక్షణ లో వైద్య సిబ్బంది సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలని పేర్కొన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో .డా.డేవిడ్ సెల్వ రాజ్, డా.పద్మశ్రీ, గైనకాలజిస్ట్ డా.సోమ శేఖర్ అనస్తీసియా,డా.రాధిక పీడియాట్రిషన్, డా.నవీన్ కుమార్ పీడియాట్రిషన్ , డా.శశిభూషణ్ రెడ్డి , డా. శ్రీనివాస్ రెడ్డి ,డా. విష్ణుమూర్తి , ప్రమీలా దేవి, హేమలత పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుడు మృతి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉంతకల్ గ్రామ రెవెన్యూ సహాయకుడైన తలారి గంగాధర్ గురువారం మృతి చెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే బొమ్మనహాల్ తహసిల్దార్ సి మునివేలు సంఘటన స్థలానికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం తరపున ఆర్థిక సహాయం అందించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు అంతా కలిసి వారి అంత్యక్రియలు పాల్గొన్నారు.

## 11న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్

### రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రాఘవేంద్ర

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జనవరి 18 న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష వ్రాయనున్న విద్యార్థులకు ఒక సువర్ణ అవకాశం గత 15 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్, రాష్ట్రియ మిలిటరీ స్కూల్, నవోదయ, రాష్ట్రియ మిలిటరీ కాలేజీ వంటి ప్రతిష్టాత్మక జాతీయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలకు కోచింగ్ అందిస్తూ, ప్రతి సం కచ్చితమైన ఫలితాలు సాదిస్తున్న ఏకైక విద్యాసంస్థ రఘు సైనిక్ స్కూల్ వారి ఆద్వర్యంలో జనవరి 11న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ - 2026 నిర్వహించనున్నారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ - 2026, రాయలకున్న వారు స్టూడెంట్, సైనిక్ స్కూల్ అప్లికేషన్ను వాట్సాప్ ద్వారా 9491986783 కి పంపాలని రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రాఘవేంద్ర తెలిపారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ - 2026 క్లాస్ 6 మరియు క్లాస్ 9, ఆన్లైన్, ఆఫ్లైన్ లలో ఇంగ్లీషు, తెలుగు మీడియం ల లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సైనిక్ స్కూల్ అప్లికేషన్ను వాట్సాప్ ద్వారా 9491986783 కి పంపి రిజిస్టర్ చేసుకున్న వారికి ఉచితంగా సైనిక్ స్కూల్ ప్రీవియస్ ఇయర్ క్వశ్చన్ పేపర్స్ మరియు మోడల్ పేపర్స్ అందజేస్తామని తెలిపారు.

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ - 2026, జనవరి 11 ఆదివారం ఉదయం 9 గం నుండి మధ్యహాన్నం 1 గం వరకు, రఘు సైనిక్ స్కూల్, జీఎస్టీ భవన్ ప్రక్కన,సంగమేష్ నగర్, ఆనంతపురంలో నిర్వహించడం జరుతగుతుందని, ఇతర వివరాలకు 9491986783, 9182837914 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## కొండెక్కిన చికెన్ ధర



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలంలో చికెన్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చికెన్ తో పాటు కోడిగుడ్లు కూడా పెరిగిపోవడంతో వినియోగదారులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. కేజీ రూ. 300లు నుండి రూ. 280లకు విక్రయిస్తున్నారు. ఇంకా మారుమూల గ్రామాల్లో రూ. 350లు ధర పలుకుతుంది. కోడుగుడ్డు ఒక గుడ్డు రూ. 10లు విక్రయిస్తున్నారు. సామాన్య ప్రజలు తినలేక పోతున్నారు.

## మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్ప్రెస్‌కు ముద్దనూరు లో హాల్టింగ్..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం మధ్యతిరిగే డైలీఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులకు ప్రయాణీకుల సౌకర్యార్థం ఈనెల11ఆదివారం నుంచి కడప జిల్లా ముద్దనూరు స్టేషన్ లో హాల్టింగ్ /స్టాంపింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు దక్షణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్ళే నంబర్ 17215 ధర్మవరం ఎక్స్ ప్రెస్ ముద్దనూరు నుండి ప్రతిరోజూ ఉదయం 06:14/15 గంటలకు బయలుదేరుతుంది. తిరుగుప్రయాణంలో ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 17216 మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ ప్రతిరోజూ రాత్రి 08:14/15 గంటలకు బయలు దేరుతుందని దక్షణ మధ్య రైల్వే తన ప్రకటనలో పేర్కొంది.

## లక్ష్మణ్ మూర్తిని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ మూర్తి ను మాజీ ఎంపీ తలారి రంగయ్య అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రిలో పరామర్శించారు. లక్ష్మణ్ మూర్తి ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి, లక్ష్మమ్మూర్తికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ కోసం నిత్యం శ్రమిస్తున్న లక్ష్మణ్ మూర్తి అనారోగ్యానికి గురి కావడం నన్ను కలిసి వేసిందని, త్వరలో లక్ష్మణ్ మూర్తి ఆరోగ్యంగా మేలుకోవాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవలసిన అవసరం లేదు, పార్టీ, నేను ఎప్పుడు అండగా ఉంటానని లక్ష్మణ్ మూర్తి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎను ముల దొడ్డి సర్పంచ్ విజయకుమార్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాస్మోస్ ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం 3వ రోడ్ లో కాస్మోస్ ఫౌండేషన్ స్కూల్ లో గురువారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు జీవీఆర్ ఫంక్షన్ హల్ లో మానేజ్మెంట్ రూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఆటలపాటలతో డాన్సులు చేస్తూ.. ఎంతో ఉత్సహం తో విద్యార్థుల తల్లితండ్రులను ఆకట్టుకున్నారు. అలాగే పిల్లలు వేసాధారణలో హిరణ్య కసపుడు, ప్రహలాదుడు, మహా విష్ణువు, నరసింహ స్వామి అవతారంలో ఆకట్టుకున్నారు. కార్యక్రమం లో మానేజ్మెంట్ రూపా, సృజన, టీచర్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎంకి జనసేన వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** తనకల్లు మండలంలోని దిగువ చెక్కవారిపల్లి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు బుధవారం కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆ సమస్యను పరిష్కరించడానికి గురువారం కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవప్రసాద్ ఆధ్వర్యంలో కదిరిఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణని కలిసి చెక్కవారిపల్లి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామంలో ఎక్కువమంది వ్యవసాయం పై ఆధార పడిన కుటుంబాలు, అలాగే తమలపాకులు, కాయగూరలు పండిస్తారని వారి వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునే కొరకు రోజూ పట్టణానికి రావాల్సి ఉందని రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని ,కాబట్టి బస్సు సౌకర్యం కల్పించి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. డిపో మేనేజర్ రామకృష్ణ సానుకూలంగా స్పందించి ఓరువాయి గ్రామానికి వెళ్ళే బస్సు నూ చెక్కవారిపల్లి వరకూ పొడిగించ డానికి చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కవారిపల్లి గ్రామస్తులు నాగరాజు, రామమోహన్,శ్రీనివాసులు, మణికంఠ, పట్టణ అధ్యక్షులు చలపతి,రవికుమార్,చిన్నపరెడ్డి, అంజి బాబు, రాజేంద్ర ప్రసాద్, ఇర్ఫాన్, రఘు, రాజారాం, రాయుడు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## గుడిబండ ఉపాధ్యాయులు బృందం క్యాలెండర్ ఆవిష్కరణ



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం ఎం ఆర్ సి కార్యాలయం లో ఏపీ టి ఎఫ్ డైరీ, క్యాలెండర్, ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్ రెడ్డి ,రవిచంద్ర కుమార్ , ఏపిటిఎఫ్ అధ్యక్షులు, కే రంగ నాథ్, మరియు ఎస్టి గోవిందరాజు, జిల్లా కార్యదర్శి జై రాము మండల అధ్యక్షులు ఎం వి మంజునాథ్ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెస్ బంగారు లింగ , ఆర్ విజయ్ బాబు కే జగన్నాథ్ నాయక్, నర హరి డిసి తిప్పేస్వామి మంజుల ఇతర ఉపాధ్యాయులు, సీ ఆర్ పి లు, ఎం ఆర్ సి సిబ్బంది, క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాదారు నుండి కాపాడాలని వినతి



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండలంలోని తూపల్లి దళితవాడ గ్రామ ప్రజలు గురువారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. తాసిల్దార్ కు అందజేసిన వినతిపత్రంలో.. గత ప్రభుత్వం పేద ప్రజల కోసం నిర్మాణానికి భూమిని కొనుగోలు చేసి ఒక కుటుంబానికి 2.50 చొప్పున పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే మా వద్ద పట్టాలు కూడా ఉన్నాయని, ప్రస్తుతం మేము ఆ భూమిని స్మశాన వాటికగా వాడుకుంటున్నామని, ఇదే భూమిలో ప్రభుత్వ పాఠశాల కూడా ఉందని తెలిపారు. ఈ భూమి సర్వే నంబర్ 1455 -2 అని ఇందులో మూడు ఎకరాలు తోట నారాయణరెడ్డి కుమారుడు టీ ప్రదీప్ రెడ్డి (ఉబ్బరవాండ్లపల్లి నివాసి) కబ్జా చేసి ఆన్లైన్ నందు ఆయన పేరున నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడడంతోపాటు, ఆన్లైన్లోనే ఆయన పేరుతో ఉన్న ఈ సర్వేనంబర్ను తొలగించాలని తాసిల్దారును కోరినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన బాబు, పి వెంకట రమణ, దాసప్ప , రామాంజనేయులు, శంకర తదితరులు ఉన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ సన్మానించిన టిడిపి నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ను నల్లమాడ మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోట్ల మంజూరెడ్డి, జిల్లా కార్యదర్శి అబ్బాస్ ఖాన్ అరవింద్ బాబు , నల్లమాడ జనసేన కన్వీనర్ మహేష్, రాజు,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు కొనసాగిన ఎస్కేయు ఇంటర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్డిటి క్రీడామైదానంలో యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్కెయూ ఇంటర్ కాలేజిట్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం నాలుగో రోజు కొనసాగింది. ఉదయం జరిగిన యస్వీ డిగ్రీ కళాశాల, కెటిఎస్ డిగ్రీ కళాశాల రాయదుర్గం మధ్య జరిగిన పోరులో యస్వీ డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో కెటిఎస్ డిగ్రీ కళాశాల జట్టును ఓడించి యాభై మూడు పరుగుల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో భువనేశ్వర్ 27 బంతులకు గాను 36పరుగులుసాధించారు.అలాగే ప్రశాంత్ 19 బంతులకు గాను 29 పరుగులు సాధించారు. మధ్యాహ్నం యస్విజియం డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం, పీవీకేకే డిగ్రీ కళాశాల మధ్య జరిగిన పోరులో యస్విజియం డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో పీవీకేకే డిగ్రీ కళాశాల ఓడించి 4 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇందులో అరవింద్ 16 బంతులకు గాను 21 పరుగులు సాధించారు.అలాగే మహేష్ 17 బంతులకు గాను 26 పరుగులు సాధించారు. యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల , శ్రీ వాణి డిగ్రీ కళాశాల అనంతపురం మధ్య జరిగిన పోరులో యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో శ్రీ వాణి డిగ్రీ కళాశాల జట్టును ఓడించి ఎనిమిది వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో దినకర్ 15 బంతులకు గాను 31 పరుగులు సాధించారు.మరియు ప్రశాంత్ 15 బంతులకు గాను 44 పరుగులు సాధించారు. ఆర్ట్స్ కళాశాల, శ్రీ సాయి కళాశాల ధర్మవరం మధ్య జరిగిన పోరులో ఆర్ట్స్ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో శ్రీ సాయి కళాశాల ధర్మవరం జట్టు ను ఓడించి 43 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇందులో తిరుమల 42 బంతులకు గాను 55 పరుగులు సాధించారు. చైతన్య 9 బంతులకు గాను 33 పరుగులు సాధించారు. ఎస్కెయూ యస్ యస్ జి యస్ డిగ్రీ కళాశాల గుంతకల్ మధ్య జరిగిన పోరులో యస్ యస్ జి యస్ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ఎస్కెయూ జట్టు ను ఓడించి 43 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇందులో షాహిద్ రజాక్ 47 బంతులకు గాను 93 పరుగులు సాధించారు. ఎస్ ఎస్ బి న్ ఎస్వీ జి యం కళాశాల మధ్య జరిగిన పోరులో ఎస్ ఎస్ బి న్ అత్యుత్తమ ఆటతీరుతో ఎస్వీ జి యం ఓడించి 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇందులో నిక్షత్ 31 బంతులకు గాను 43 పరుగులు సాధించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ ఏవో.ఏ.శ్రీనాథ్ ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్, యం.రామ్మోహన్, బి.ఆనంద్,శ్రీరామ్,జయరాం,నరసింహాచారి క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

### సోషల్ కోఆర్డినేటర్ మంజునాథ్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా కూటమి పార్టీలు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరు కావాలని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసు కోవాలని పుట్టపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశాయ్ కోట్ల మంజునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ, ఓబులదేవరచెరువు, అమడగూరు మండలాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నేడు ఓబులదేవరచెరువు మండల ఐటిఐ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అందులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పాల్గొని తమ సమస్యలు విన్నవించుకొని పరిష్కరించుకోవాలని తెలిపారు.అదేవిధంగా అంతకుముందు నల్లమాడ మండలం లోని పెమనకుంటపల్లి తండాలో ఉదయం 10 గంటలకు గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరవుతారన్నారు.ఉదయం 10:30 గంటలకు కురుమాల లో ఏర్పాటుచేసిన గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జడ్పీ సీఈవో



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం జడ్పీ సీఈఓ శివశంకర్ కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి,మొటుకుపల్లి గ్రామ పంచాయతీలో జరుగురుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో తడి -పొడి చెత్త సేకరణ వివరాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను పరిశీలించారు. షెడ్ వర్మీ కంపోస్ట్ తయారీ జరగకపోవడం పై జడ్పీ సీఈవో అసంతృప్తిని వ్యక్తం చేశారు. తక్షణమే షెడ్ నందు బోర్ వేసి, వర్మీ కంపోస్ట్ తయారీ ప్రారంభించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ రహిత పంచాయతీలను చేయడానికై కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త దిబ్బలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో పోలప్ప,షామీర్, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## త్రాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తులు చేపించిన అధికారులు

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం ధనాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో తాగడానికి నీళ్లు కరువాయా కొంచెం జర చూడండి సారు.. అనే శీర్షిక నేటిసూర్య లో ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించారు. గురువారం తాగు నీటి పైప్ లైన్ కు మరమ్మతులు చేయించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తాగునీటి కుళాయిలకు మోటార్ లు పెట్టవద్దన్నారు. మోటార్ లు పెడితే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ గ్రామస్థులకు హెచ్చరించారు.

## కల్లుమర్రి గ్రామ సచివాలయం నందు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం యస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా బుధవారం రోజు మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీ గ్రామ సచివాలయం నందు తెదేపా మండల అధ్యక్షులు కల్లుమరి నాగరాజు ఎమ్మార్వో చక్రవర్తి మండల సర్వేయర్ హరీష్ తదితరులు పాల్గొని రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగరాజు అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు డీలర్లు వైస్ సర్పంచు వార్డ్ నెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ కల్లుమర్రి పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వశిష్ట పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన తెలుగు జాతి గర్వపడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు మన పండుగ గురించి తెలియజేయడం జరిగింది. అలాగే భోగి మంటలు, పొంగలి తయారు చేసి పిల్లలకు పంచడం జరిగింది. కరస్పాండెంట్ మాట్లాడుతూ సూర్యుడు మకరరాశిలోకి ఎలా ప్రవేశిస్తాడు అనే దాని మీద సంక్రాంతి పండుగ ఎలా జరుపుకుంటార అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షింటో, డైరెక్టర్ సుమతి, అమానుల్లా, పవిత్ర, పూజ, సాహి స్త, గంగప్ప , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించి కార్మికుల నిరసన



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమానికి గురువారం దిగారు. శానిటేషన్ కాంట్రాక్టర్ మేనేజర్ సూపర్వైజర్లు కార్మికుల పట్ల అనుచితంగా వ్యవహరించారని దాడులకు పాల్పడుతున్నారని తమను రక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున వారు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కార్మికులను తొలగించే కార్యక్రమానికి సంబంధించి పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ఎందుకు ప్రధాన కారణం అని మండిపడ్డారు. నెలలు గడుస్తున్న జీతాలు కూడా చెల్లించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల నుంచి అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనేక ఇబ్బందులు పడుతూ పనులు చేశామని వారు తెలిపారు. కోవిడ్ సమయంలో కూడా తాము విధులు నిర్వహించామని తక్కువ జీతంతో పనిచేసిన నేపథ్యంలో జీతం పెరిగిన సందర్భంగా ప్రస్తుత కాంట్రాక్టర్ తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున మరింత నిరసనలను తెలుపుతామని వారు హెచ్చరించారు.

### అనంతపురంలో గంజాయి కట్టడికి

# పోలీసుల ఉక్కుపాదం

**కేఫ్‌లలో స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** నగరంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ జగదీష్ , ఆదేశాల మేరకు, అనంతపురం వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వన్ టౌన్ పరిధిలోని అన్ని కాలనీలతో పాటు కేఫ్‌లలో స్నిఫర్ డాగ్ సహకారంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా త్రీటౌన్ పరిధిలోని కేఫ్‌లు, టీవీ టవర్ ప్రాంతం, ఆర్టీవో ఆఫీస్ పరిసరాలు, హౌసింగ్ బోర్డ్, కలెక్టర్ ఆఫీస్, బుడ్డప్ప నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగం, నిల్వలు, రవాణా జరుగుతుందా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా, గంజాయి కట్టడికి ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. కేఫ్ నిర్వాహకులు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, అలాగే ప్రజలు ఎవరైనా మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసిన

# నూతన ఎన్జీవో సంఘం నాయకులు



**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 08:** అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ మరియు జిల్లాలోని 10 తాలూకాలో బలపరిచి ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి జక్కుల మాధవ ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి అనంతపురం జిల్లా కమిటీ ని మరియు జిల్లాలో ఉన్నటువంటి పది తాలూకా అధ్యక్ష కార్యదర్శులను పరిచయం చేయించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో అసోసియేషన్ క్యాలెండర్ ను తర్వాత డైరీ ను వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న ఉద్యోగుల సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి ప్రధానంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అయినటువంటి గ్రేడ్-3 ఏఎన్ఎం సంబంధించి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించినటువంటి పనులు మాత్రమే అప్పగించాలని ఇతరత్రా సర్వేలను మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్ ద్వారా మున్సిపల్ కమిషనర్లకు మరియు ఎంపీడీవో లకు స్పష్టమైన ఆదేశాలు ఇప్పించాల్సిందిగా కోరుచున్న కోరడమైనది. అంతేకాకుండా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దీర్ఘకాలంగా ఉద్యోగులకు సంబంధించినటువంటి సరెండర్ లీవులు సర్వీస్ రెగలైజేషన్ పోలీస్ వెరిఫికేషన్ అయినప్పటికీ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నాయి ఇవన్నీ కూడా పరిష్కరించాలని మరి అంతేకాకుండా ఎం ఎల్ హెచ్ పి ఉద్యోగులకు సంబంధించినటువంటి పెండింగ్ జీతాలు మరియు వారి మెటర్నటీ లీవ్ త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మరి నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించినటువంటి అనేక రకమైనటువంటి సర్వీస్ మేటర్సును త్వరితగతింగా పరిష్కరించాలని మరి ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉన్నటువంటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తపాలా సెక్షన్ కూడా ఏర్పాటు చేయకపోవడం తపాల్లో వారి గ్రీవెన్స్ కానీ వారికి సంబంధించినటువంటి సర్వీసురిజిస్టర్లు కావచ్చు ఇతరత్రా పనులకు గంటల తరబడి వేచి ఉండాల్సినటువంటి పరిస్థితిలో వస్తున్నాయి ఇదివరకు ఉన్నటువంటి తపాలా సెక్షన్ కూడా పునరుద్ధరించాలని తద్వారా ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుచున్నాము. అలాగే మరోవైపు వ్యవసాయ శాఖ సంచాలకులు ఎం రవి ను జిల్లా అధ్యక్షులు మాధవ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో కలిసి నూతనంగా ఎన్నికైనటువంటి సభ్యులను పరిచయం కార్యక్రమం చేయడం జరిగింది, వారు కూడా ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగినది, ఈ సందర్భంగా గౌరవ వ్యవసాయ శాఖ డిడి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు పి శ్రీధర్ బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ బాబు ,నాయకులు లక్ష్మ నరసయ్య, ఋషికేశ్, వంశీ బాబు, ప్రవీణ్ కుమార్ ,పద్మావతి అనంతపురం నగర శాఖ అధ్యక్షులు మనోహర్ రెడ్డి ,ఉమాశంకర్ మరియు సింగనమల అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసులు ఉరవకొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ , గురు ప్రసాద్ ,కంబదూరు తాలూకా అధ్యక్షులు ఉమా మహేష్ , మధుబాబు,జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మనారాయణ మరియు జిల్లా నాయకులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తి చేసుకున్న

## విద్యార్థినులకు ప్రశంసపత్రాలు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణం శ్రీ కన్యకా పరమేశ్వరి డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో గత ఐదు రోజులుగా డ్రోన్ పైలెట్ శిక్షణ చివరి రోజు సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మయ్య ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినిల శిక్షణ నైపుణ్యాన్ని పరిశీలించి, ప్రశంస పత్రాలు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్రోన్ ఫైటింగ్ శిక్షణ ముఖ్యంగా మహిళ విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం పీఎం ఉష నిధుల ద్వారా శిక్షణ అందిస్తున్నారు అని తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విద్యార్థినిలు రాబోయే భవిష్యత్తులో ఆర్థిక భరోసాగా ఈ నైపుణ్యం శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాను డ్రోన్ హబ్బుగా తీర్చిదిద్దాలని సంకల్పించారని, ఈ శిక్షణ ద్వారా 100 మంది విద్యార్థులకు శిక్షణ అందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ డ్రోన్ల ద్వారా రైతులకు వ్యవసాయ భారం తగ్గుతుందని, మందుల పిచికారిలో సులభతరంగా ఈ డ్రోన్ల ద్వారా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పజులు, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు అంజి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప,, హనుమంతు గారు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ కాలువ సన్నన్న**





**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియమితులైన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని మార్గనిర్దేశం చేశారు. గుమ్మగట్ట మండలం నుండి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా పార్టీ ప్రధాన కార్యాలయంలో శిక్షణ తరగతి వరకు నన్ను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తు ఇంతటి చక్కటి అవకాశం కల్పించిన నా ఆరాధ్య దైవం నా రాజకీయ గురువు కాలవ శ్రీనివాసులు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు.మండల కన్వీనర్ గా నాకు మద్దతు నిలిచిన మన యువనేత కాలవ భరత్ మరియు గుమ్మగట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రజలకు మరొక్కసారి నా ధన్యవాలు తెలుపుకొంటున్నాను. అదేవిధంగా టీడీపీ మండల కన్వీనర్ గా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమలను ముందుకు తీసుకెళ్లితనాని ఆయన తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు కేసులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. కేసు లకు సంబంధించిన పురోగతిపై ఎస్సై చెన్నయ్యను అడిగి తెలుసుకుని, పలు సూచనలు ఇచ్చారు. అలాగే గతంలో గంగమ్మ గుడి వద్ద జరిగిన గురించి, సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోడిపందేలునిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడిగా పోతురాజు ప్రసాద్ నియామకం



**మడకశిర, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో బుధవారం మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ పోతురాజు ప్రసాద్ ను శ్రీ సత్యసాయి జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడిగా నియమించారు. అనంతరం జాతీయ అధ్యక్షులు రమణ జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రసాద్ కు నియామక పత్రాన్ని, గుర్తింపు కార్డును అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పోతురాజు ప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎస్.వి. రమణయ్య , జిల్లా చైర్మన్ శ్రీ గంగులయ్య కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీతో కూడిన సేవ అందిస్తానన్నారు. బాధ్యతలను అత్యంత నీతి, నిజాయితీ మరియు నిష్పక్షపాతంగా విధులను నిర్వహిస్తానన్నారు. బాధితులు ఎవరైనా సహాయం కోసం సంప్రదిస్తే, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు: ప్రజలు తమ సమస్యలను నేరుగా 949507269 అనే వాట్సాప్ నంబర్‌కు పంపవచ్చని ఆయన ప్రజలకు సూచించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చూపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సమితి ప్రతినిధులు, సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డిని కలిసిన పాటిల్ జయరామిరెడ్డి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గుంతకల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా కన్వీనర్, గుంతకల్ మండలం నెలగొండ సర్పంచ్ భర్త పాటిల్ జయరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పత్రికలకు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి ఫోన్ చేసి పిలవడంతో బుధవారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. అనంతరం మాజీ సీఎం ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని సమస్యలపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్లు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రిని కలవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## తాగునీటి బోరుబావి చెంత 40మీటర్ల కేబుల్ వైర్ చోరీ



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని నరసాపురం పంచాయతీలో నెలలో రెండుసార్లు ఏదో ఒక చోట పైపులైన్లు పగలగొట్టడం లేదా కేబుల్ వైర్లు కట్ చేసుకొని పోవడం సర్వసాధారణశీ అయిపోయింది బుధవారం రాత్రి నరసాపురం పంచాయతీ ఎన్. ముద్దిరెడ్డిపల్లి బస్సు షెల్టర్ దగ్గర ఉన్న స్వచ్ఛమైన తాగునీటి బోరుబావి 40 మీటర్ల కేబుల్ వైరు కట్ చేసి తీసుకెళ్లారు ఇలా ఇదే బోర్ బావి దగ్గర ఎనిమిది సార్లు చేశారు ఇది కాక మరో 15 చోట్ల రకరకాలుగా పంచాయతీకి సంబంధించిన పైప్ లైన్స్ పగలగొట్టడం కేబుల్ వైర్లను అపహరించుకుపోతున్నారు అని సర్పంచ్ రామచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హేమావతి ఎంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు వైకాపా నాయకులు మాజీ డీలర్ బైరప్ప కుమారులు అయ్యప్ప స్వాములు శబరిమలైకు ఇరుముడితో బయలుదేరారు. వారు మాట్లాడుతూ వారి ప్రయాణం సుఖశాంతంగా జరిగి శబరిమలై యాత్ర చేసి స్వామివారికి పాత్రులు కాగలరని ఆకాంక్షస్తున్నట్లు బైరప్ప తెలిపారు. ఇరుముడి తో బయలుదేరిన భక్తులకు తోచిన కానుకలు ఇస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాములను శబరిమలై అయ్యప్ప దర్శనానికి పంపించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ డీలర్ బీరప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 67వ సర్వసభ్య సమావేశం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 67వ సర్వసభ్య సమావేశము జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో గురువారము అనంతపురము మండలం రాచానుపల్లి గ్రామంలోని యేసు కృపా మందిరం లో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు డాక్టర్. బిషప్ పి పాల్ ప్రసంగిస్తూ నిత్యానందం మెస్సయ్య గాస్పల్ మినిస్ట్రీస్ డోన్ "యాకోబు ప్రార్థనలో దేవునితో బ్రతిమిలాడెను, దేవునితో పెనుగులాడెను దేవునితో పోరాడెను, మహా రోదనతోను ప్రార్థనలను యాచనలను సమర్పించెను, తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను, మగసిరి కలవాడై అతడు దేవునితో పోరాడెను. మనము దేవుని సన్నిధిలో ప్రార్థనలు పోరాడే వారిగా ఉండాలని బోధించారు. ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ నవీన్ కుమార్ ప్రసంగిస్తూ "ఏలియా ఎలీషా ల సంబంధము, ఎలీషా రెండంతల అభిషేకము కోరుకున్నాడు. మనము అడిగిన దానిని బట్టి పొందుకుంటాము పొందుకున్న దానిని బట్టి . గురువు లేని పరిచర్య గురి తప్పును. కావున ప్రతి సేవకుడు ఒక ఏలియా వలె అభిషేకించబడిన సేవకుని గురువుగా కలిగి ఉండాలి అని బోధించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ ,, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్ జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాన్, పాస్టర్ విజయ్ సింహ పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యుడైన పాస్టర్ ప్రసాద్ అనారోగ్యముతో అనంతపురం మార్క్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో.. వైద్య సేవల కోసం రూ.. 16,200అసోసియేషన్ కమిటీ చేతుల మీదుగా అందజేశారు. 2025 ఫ్రీ క్రిస్మస్ సందర్భమున వివిధ కారణాలవల్ల క్రిస్మస్ గిఫ్ట్ పొందని దైవ సేవకులకు జనవరి మాసంలో వారికి బహుకరించారు. అనంతరం గౌరవ అతిధులను మూమెంటో శాలువాతో సత్కరించారు. ప్రేమ విందుతో కార్యక్రమము ముగించారు.

# 12 నుండి ఆర్టిసి అద్దె బస్సుల సమ్మె

**- అద్దె బస్సు యజమానుల సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అసోసియేషన్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్టిసి అద్దె బస్సుల యజమానుల సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు జనవరి 12 నుండి అద్దె బస్సులను నిలుపుదల చేసి సమ్మె నిర్వహిస్తున్నట్లు యజమానులు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, యూనస్ భాష జిల్లా ఉపాధ్యక్షులు గుంతపల్లి గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అద్దె బస్సుల యజమానుల సంఘం అనంతపురం ఉమ్మడి జిల్లా లో తిరుగుతున్న వివిధ రకాల అద్దె బస్సులలో గత ఏడాది ఆగష్టు 15 వ తేదీ నుండి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం వలన ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ , సిటీ ఆర్డినరీ , అల్ట్రా పల్లెవెలుగు , పల్లెవెలుగు అద్దె బస్సులకు విపరీతమైన ప్రయాణికుల రద్దీ పెరగటం వలన ఆ రద్దీ కనుగుణంగా సరిపడా బస్సులు లేకపోవటంతో వున్న అరకొర బస్సు లకే ఓవర్లోడ్ అగుట వలన ప్రమాదాలు, బస్సు లలో ప్రయాణికుల గొడవలు , మా సిబ్బంది పై దాడులు, చేయి చేసుకోవటం, బస్సు ల నిర్వహణకు విపరీతమైన ఆర్థిక భారం పెరగటం వలన ఈ పథకం అమలు అయ్యి ఇప్పటికి సుమారు 5 నెలలు గడిచినప్పటికీ ఆర్ టి సి సంస్థ మా మొర వినకుండా జనవరి 2026 వ తేదీ నుండి కంటి తుడుపు చర్యగా ఒక సర్క్యులర్ ఫిబ్రవరి 2026 విడుదల చేశారన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ మా అగ్రిమెంట్ , ప్రజా రవాణా నిబంధనలకు వ్యతిరేకంగా సీటింగ్ కెపాసిటికి మించి ప్రయాణికులను ఎలా ఓవర్లోడ్ చేస్తారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఓవర్ లోడ్ కారణంగా ఇన్స్యూరెన్స్ కావేరజ్ అవ్వక అద్దె బస్సు ఓనర్లు ఆస్తులు అమ్ముకొని సెటిల్ చేయాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది. పై విషయాలు పరిష్కారం కొరకు ఎన్నో ధఫాలు సంస్థ ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవుట వలన గత్యంతరం లేక ఈ అధిక భారం మోయలేక నిస్సహాయ స్థితిలో ఈ నెల 12 వ తేదీ నుండి రాష్ట్రంలో తిరుగుతున్న అద్దె బస్సులన్ని నిరవధికంగా సమ్మె చేయడానికి నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దె బస్సు యజమానుల సంఘం నాయకులు సునీల్, రేవణ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ భద్రతే మా కర్తవ్యం



**నార్పల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ లో ఉన్నటువంటి శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో రాజగోపాల్ మాట్లాడుతూ! విద్యార్థు లను బస్సు ఎక్కించేటప్పుడు దించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వేగ నియంత్రణ, లైసెన్స్,వాహన ఫిట్నెస్ ,ప్రాధాన్యత ముఖ్యమని వివరించారు. తదుపరి డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు, సురక్షత డ్రైవింగ్ ద్వారా విద్యార్థుల ప్రాణ భద్రత సాధ్యమని వివరించారు. వీటన్నిటితో పాటు పాఠశాల వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని బస్సు డ్రైవర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కర స్పాండేడ్ శ్రీనివాసరెడ్డి, తేజు వంతు రెడ్డి, బస్సు డ్రైవర్లు, క్లీనర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న కన్నడ హాస్యనటులు



**అమరాపురం మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం నకు కన్నడ సినీ నటులు, హాస్యనటులు ది లెజెండ్ యాక్టర్ టెన్నిస్ కృష్ణ, కన్నడ దర్శకులు, డైరెక్టర్ లయ కోకిల గురువారం అమరాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ స్వగృహానికి విచ్చేసినారు. అక్కడ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి వారికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం అమరాపురం బస్టాండులో ఆటో యూనియన్ వారు జనసేన నవీన్ కుమార్ తో పాటు కలిసి కన్నడ సినిమా హాస్య నటులకు సాలవాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. తదనంతరం హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం కు వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను వినియోగించారు. కొత్తగా త్రిబుల్ నైన్ మూవీ షూటింగ్ ప్రారంభం విజయవంతం కావాలని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, జోగి, చలపతి, అక్షపల్లి బాబాజాన్, నిద్ర గట్ట హొన్నరప్ప, ఆవాజ్, ఆటో గిరి, శివరాం మారన్న, ఆటో మను, చరణ్, బడిగా పల్లి సుభాని తదితర జనసేన పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెందకచర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి కూతురు సాహిత్య ఓణీల శుభ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయ సమన్వయ కర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి టిడీపల్లి రంగనాథ్ ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు శేషాద్రి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వివిధ కమిటీ అధ్యక్షులు నరసింహ,సికిందర్, మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, ఓం కుమార్,మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు అంజలి, రఘునందన్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, మరియు మొదలగు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో సింగం-4

## నేరగాళ్లకు నిద్రలేని రాత్రులు!!
## రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ ఉక్కుపాదం



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా నేరగాళ్లకు గుండెల్లో దడ పుట్టిస్తోంది ఒకే ఒక్క పేరూ రెండో పట్టణ సీఐ శ్రీకాంత్. చట్టానికి అతీతంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా సరే వదలని తత్వంతో, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ సింగం,4,గా పేరు తెచ్చుకున్నారు. అనంతపురం నగరంలోని వన్‌టౌన్ పరిధిలో మైక్రో ఫైనాన్స్‌ల పేరిట సామాన్య ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ మాఫియాపై సీఐ శ్రీకాంత్ ఉక్కుపాదం మోపారు. బాధితులను పిలిపించి, మాఫియాను స్టేషన్‌కు రప్పించి కౌన్సిలింగ్ చేయడంతో పాటు చట్టం ఎంత కఠినమో రుచి చూపించారు. ఇక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్ షాపుల వద్ద అమ్మాయిలను వేధిస్తూ ప్రజలకు ఇబ్బందిగా మారిన ఆకతాయిలపై ఎలాంటి వెనుకంజ లేకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్డు మీదే కౌన్సిలింగ్ చేసి, ప్రజలకు భద్రత కల్పిస్తూ నిందితులను నేరుగా రిమాండ్‌కు తరలించారు. అనంతపురంలో పెరుగుతున్న గన్ కల్చర్‌కు చెక్ పెట్టిన, ఘనత కూడా సీఐ శ్రీకాంత్‌కే దక్కింది. గ్వాలియర్ నుంచి అక్రమంగా గన్స్ తరలించి కర్నూలుకు అమ్ముతున్న ముఠాను పట్టుకొని, వారి వద్ద నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకుని నిందితులను అనంతపురం తీసుకొచ్చి రిమాండ్‌కు పంపారు. ఇటీవల గంజాయి బ్యాచ్ హల్చల్ చేస్తూ పరస్పరం కత్తులతో దాడులు చేసుకుంటున్న ఘటనలో, తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ధైర్యంగా ముందుకు వెళ్లిన సీఐ శ్రీకాంత్‌తో తనపై కత్తి దాడి జరిగినా కూడా వెనక్కి తగ్గలేదు. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు మోకాలిలో బుల్లెట్ దింపి, ప్రజలకు భద్రతపై భరోసా కల్పించారు. రెండు రోజుల క్రితం జిల్లా పరిషత్ హాల్లో రాజకీయ హల్చల్ చోటు చేసుకున్నప్పుడు కూడా పార్టీలకతీతంగా చట్టమే తన మార్గమని నిరూపించారు. టిడిపి పార్టీ నాయకుల అనుచరులపై నిర్మోహమాటంగా మాట్లాడి, పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యను శ్రద్ధగా వింటూ, న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న సీఐ శ్రీకాంత్ నేరగాళ్లకు భయం, బాధితులకు భరోసాగా నిలుస్తున్నారు. అనంతపురంలో శాంతి భద్రతలు కాపాడుతూ, ప్రజల మన్ననలు పొందుతున్న రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ నిజంగానే 'సింగం4' అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## కాంట్రాక్టర్లను నిలువునా..
# ముంచుతున్న ప్రభుత్వం

### కాంట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరుతెచ్చే కాంట్రాక్టర్లను ప్రభుత్వం నిలువునా ముంచుతుందని కాంట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం ఓటీఆర్ఐ ఆవరణంలో కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.లింగప్ప, వైస్ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మోహన్ బాబు, ట్రెజరర్ గోవిందు, కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనంతపురం జిల్లాలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా.. కాంట్రాక్టర్లు అందులో సగభాగమని, కాంట్రాక్టర్ పనిచేయనిదే ప్రభుత్వానికి మంచి పేరు రాదని పేర్కొన్నారు. అలాంటి కాంట్రాక్టర్లమైన మాకే తీరని అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. దాదాపుగా ఎనిమిది సంవత్సరాల నుంచి కోట్ల రూపాయలు మొండి బకాయిలు రావాల్సి ఉండగా ఒక రూపాయి కూడా ప్రభుత్వం నుంచి మాకు బిల్లులు రాలేదని, మేము ఎలా బ్రతకాలని మీడియాతో వారి ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కాంట్రాక్టర్లను నమ్మే పరిస్థితి లేదని అప్పులు తెచ్చుకున్న వారికి కనీసం వడ్డీలు కూడా కట్టలేక పోతున్నామని ప్రభుత్వం ఈ సంక్రాంతి కన్నా సంక్రాంతి తోఫా మాదిరిగా మాకు బకాయిలు విడుదల చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు.



## ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కాలేజ్‌లో
# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం..

### విద్యార్థులతో అవగాహన కార్యక్రమం..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా అనంతపురం జిల్లాలోని ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కాలేజ్లో అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. సునీల్ కుమార్, ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వెన్నపూస దివ్య రెడ్డి, ఎండి వెన్నపూస చంటిరెడ్డి హాజరయ్యారు. ఆర్టీఓ సునీల్ మాట్లాడుతూ.. జనవరి 1 నుండి జనవరి 30 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత అంశం కాదని, సమాజం మొత్తం బాధ్యతగా భావించాల్సిన అంశమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చిన్న వయస్సులోనే సరైన అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని సూచించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ నినాదం శిక్షణతో భద్రత.. సాంకేతికత ద్వారా పరివర్తన.. అని వివరించారు. దేశాన్ని జీరో ఫేటల్ యాక్సిడెంట్స్ జోన్‌గా (ప్రాణనష్టం లేని రోడ్డు ప్రమాదాల ప్రాంతంగా) మార్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించకూడదని, అలాగే మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని స్పష్టంగా హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గంటకు సగటున రెండు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిలో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. 2024ఉ2025 సంవత్సరంలో సుమారు 20,000 మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని, అందులో 8,500 మంది ఆంధ్రప్రదేశ్‌లోనే రోడ్డు ప్రమాదాల్లో మరణించారని గణాంకాలతో వివరించారు. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీళ్లు ఉంటాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ ఆధారిత ట్రాఫిక్ మానిటరింగ్, స్మార్ట్ కెమెరాలు, స్పీడ్ డిటెక్షన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆసుపత్రికి చేర్చడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని స్పష్టం చేశారు. భారతదేశంలో అమలులో ఉన్న గుడ్ సమారిటన్ చట్టం ద్వారా ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఒక ప్రాణాన్ని కాపాడటం వంద ప్రాణాలను రక్షించినంత గొప్ప పని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూష రెడ్డి, అడ్మిన్ ప్రిన్సిపల్స్ అంబికా రెడ్డి, హర్షవర్ధినీ, అపర్ణ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వడ్డే ఓబన్న
# జయంతి వేడుకల ఏర్పాట్లు..

### పరిశీలిస్తున్న వడ్డెర నేతలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనెల 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించనున్న వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. గురువారం నగరంలోని స్థానిక లలిత కళాపరిషత్‌లో వడ్డెర సంఘాల నాయకులు మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించి, చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర్ల మురళి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు, వడ్డెర రాష్ట్ర సీనియర్ నాయకులు మల్లెల జయరాం, వడ్డెర రాష్ట్ర సీనియర్ నాయకులు వడ్డే గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, సిఎడ్ రామకృష్ణలు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు బీసీ సంక్షమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ నెల11వ తేదీ వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వడ్డెర నాయకులు, వడ్డెర జాతి ముద్దుబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంజీవపురం రామాంజనేయులు, మంజుల నారాయణ, సుధాకర్, కుంచపు ఆది, పీట్ల రవీంద్ర, కణంపల్లి రాజు, వినాయక నగర్ ఆదినారాయణ, వడ్డెర నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## లేఅవుట్ లకు నగర పంచాయతీ ఆమోదం తప్పనిసరి.

### - మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్



**మడకశిర మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ లో ఏర్పాటుచేసిన లేఅవుట్ ను తప్పనిసరిగా ప్రభుత్వ ఉత్తర్ల మేరకు అప్రూవల్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ లేఅవుట్ ల యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026 జనవరి 26 లోపు ఎల్ ఆర్ ఎస్ ( లేఅవుట్ రేగులైజేషన్ స్కీం ద్వారా అనధికారిక లేఔట్లను అప్రూవల్ తీసుకొనే అవకాశమును ప్రభుత్వం కల్పించిందన్నారు. కావున ప్రతి ఒక్కరు జనవరి 26, 2026 లోపల లేఔట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఆయన లేఅవుట్ యజమానులకు సూచించారు. పట్టణ ప్రజలు అప్రూవల్ లేని లేఔట్లలోని ఇంటి స్థలములను కొలుగోలు చెయ్యరాదన్నారు. సదరు స్థలములను రిజిస్టర్ చేయరాదని సబ్ రిజిస్టర్ వారికి లేఖ రాసి ఉన్నామని కావున అటువంటి ఇంటి స్థలాలను సబ్ రిజిస్టర్ వారు రిజిస్టర్ చేయడం జరగదన్నారు. కావున పట్టణ ప్రజలు అప్రమత్తత వహించి నగర పంచాయతీ అప్రూవల్ ఉన్న లేఅవుట్ ల నుండి మాత్రమే ఇంటి స్థలాలను కొనుగోలు చేయాలనీ ఆయన ప్రజలకు సూచించారు.

## ఎస్టియు ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ.

కుందుర్పి(మేజర్ న్యూస్): మండల ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని బెస్తరపల్లి,నిజవల్లి ఉన్నతపాఠశాలలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిశీచారు. ఎస్టియు మండల అధ్యక్ష,కార్యదర్శులు రేవన్న,తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు,నాగరాజుతో స్టడీ మెటీరియల్ అందించారు. రాష్ట్రనేత కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకునేందుకు తయారుచేసిన ఈస్టడీ మెటీరియల్ను విద్యార్థులు బాగా ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షంచారు. ఈ కార్య క్రమంలో జిల్లానాయకులు చన్నరాయప్ప ,శివలింగప్ప, కృష్ణమూర్తి,హనుమంతప్ప మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున్,అలివేలమ్మ శివకుమార్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు






## శివాని సాధించిన విజయాలు యువతకు ఆదర్శం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** క్రీడాకారిణి శివాని సాధించిన విజయాలు యువతకు ఎంతో ఆదర్శమని వ్యక్తులు పేర్కొన్నారు. సౌత్ ఈస్ట్ ఏషియన్ రోటరీ ఇన్ఫర్మేషన్ సెంటర్, మల్టీ డిస్టిక్ ఇన్ఫర్మేషన్ ఆర్గనైజేషన్, రోటరాక్ట్ జిల్లా 3160 మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గుంతకల్ సంయుక్త ఆధ్వర్యంలో మాంటిస్సోరి స్కూల్, గుంతకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువ పారా క్రీడాకారిణి శివాని హెూసూరు ఉప్పర కు యూత్ ఐకాన్ ఆఫ్ ఆంధ్రఉ2026 అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సేరిక్ సౌత్ జోన్ డైరెక్టర్ నాగార్జున్ కర్ణాటకం, రోటరీ క్లబ్ ఆఫ్ గుంతకల్ అధ్యక్షులు యు. సుధీర్ కార్వా అందజేశారు. ఈ కార్యక్రమానికి సత్రశాల సురేష్ గుప్తా, చైర్మన్ వాసవి ఇండస్ట్రీస్, ముఖ్య అతిథిగా హాజరై, శివాని క్రీడా ప్రోత్సాహార్థం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్లు అనిల్ కుమార్, వంశీ కృష్ణతో పాటు రోటరీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై శివానిని అభినందించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో శివాని సాధించిన విజయాలు యువతకు ఆదర్శమని వక్తలు ప్రశంసించారు.

## ఈనెల 13న ముగ్గుల పోటీలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలో నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోంది. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 13వ తేదీ మంగళవారం పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన దలచినవారు తమ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నమోదు చేసుకోవాలని అభ్యర్థులు తమ పేరు, భర్త లేదా తండ్రి పేరు ఇంటి చిరునామాతో పాటు ఫోన్ నెంబర్‌ను తప్పక కనపరచవలయును. 13వ తేదీ ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## వెంకట్రాం మాటతీరు మార్చుకో..

### – మున్సిపల్ చైర్మన్ జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి మాట్లాడే మాట తీరు మార్చుకో అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి మాట్లాడిన తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రాం నువ్వు మాట్లాడిన మాటలు వీడియోలు విన్నానని చిలక పలుకులు పలికావని అన్నారు. గత ఎన్నికల ప్రచారంలో అగౌరవపరుస్తూ నువ్వు,బైరెడ్డి ఏం మాట్లాడారు ఏంది నీ పద్ధతి అంటూ ప్రశ్నించారు. ఇంకా నీ రాజకీయ భవిష్యత్తు 30సం ఎదుగుదల ఉంది పద్ధతి మార్చుకో అన్నారు.రాయలసీమ అని తొడలు కొట్టుకోవడం, రాత్రి అయితే ఎక్కువ కారం తినడం, తరువాత ఫైల్స్ ఆపరేషన్ ఏంటి నువ్వు మాట్లాడే తీరు మార్చుకో అన్నారు. రాజకీయాల్లో నాయకులు వ్యతిరేకించడం సహజమని ప్రస్తుతం నువ్వు మాట్లాడే మాటలు ప్రజలు ఒప్పుకోరు వెంకట్రాంరెడ్డి అన్నారు.

### సమస్యల పరిష్కారమే

## పరమావధిగా అహుడ గ్రీవెన్స్..

### పలు అర్జీలను స్వీకరించిన చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్ పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** సమస్యల పరిష్కారమే అహుడా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అన్నారు. గురువారం అహుడ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో వారు పలు అర్జీలను స్వీకరించారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా అహుడ పరిధిలోని లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని చైర్మన్ టిసి వరుణ్ అహుడ అధికారులను సిబ్బందిని ఆదేశించారు.

### భూ సమస్యల

## శాశ్వత పరిష్కారం

### –రైతు భూ హక్కుల పూర్తి భద్రతకు ఈ పాస్ పుస్తకాలు

### –జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రైతాంగం ఎదుర్కొని భూ సమస్యల శాశ్వత పరిష్కారం, బోగస్ విస్తీర్ణత, అనర్హుల తొలగింపు, అర్హత కలిగిన రైతులకు సమగ్ర స్పష్టమైన హక్కు పత్రాలు అందించడానికి ప్రభుత్వం రీ సర్వే, ఈ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గురువారం మండల పరిధిలోని ఉప్పలపాడు లో నిర్వహించిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పేర్కొ న్నారు. భూ సమస్యల కారణంగా గ్రామాలలో నెలకొంటున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించడానికి,రైతులకు సంబంధించిన భూమి వివరాలు సమగ్రంగా నమోదు చేయడానికి రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. అక్రమ నమోదు, నకిలీ పాసు పుస్తకాల కారణంగా ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించడానికి, రైతులకు సౌకర్యంగా వారి భూ హక్కులు కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు, గతంలో మ్యానువల్ భూముల విస్తీర్ణం హద్దులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమంలో సర్వే రాళ్లు తొలగిపోయిన, తొలగించిన కారణంగా వివాదాలు నెలకొ నేవని అటువంటి పరిస్థితి నెలకొన కుండా ఆధునిక సాంకేతిక విధానాలు, డిజిటల్ సర్వే కారణంగా ఎటువంటి వ్యత్యాసాలు గురికాకుండా స్పష్టమైన వివరాలు విస్తీర్ణం హద్దులు గుర్తించడం జరుగుతుందన్నారు. వీటిని ఆధునిక సాంకేతిక సహాయంతో డిజిటల్ రూపంలో నమోదు చేయడం వాస్తు పుస్తకాలకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం వలన భవిష్యత్తులో రైతులకు ఎటువంటి సమస్యలు ఎదురు కాని, రైతుల సమగ్ర సమాచారం క్షణాలలో తెలుసుకొని అవకాశం కలుగుతుందని తద్వారా రైతాంగ సంక్షమానికి ప్రభుత్వం అందించే పథకాలు సులభంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత రీ సర్వే, ఈ పాస పుస్తకాల నమోదులో ఎటువంటి అనుమానాలు ఏర్పడిన తక్షణమే పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుత డిజిటల్ సమాజంలో రైతాంగానికి సంబంధించిన సమగ్ర భూమి వివరాలు, డిజిట లైజేషన్ చేయడం వలన భవిష్యత్తులో రైతాంగానికి అవసరమైన సమాచారం భద్రంగా ఉంటుంది అన్నారు. అనంతరం పలువురు రైతులకు నూతన పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నారాయణస్వామి, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్, ఈదులపల్లి గంగాధర్ రెడ్డి, నాగేంద్ర పలువురు కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

### కృష్ణా గ్రాండ్ వద్ద

## నిత్య ట్రాఫిక్ సంక్షోభం

### రాత్రివేళ బస్సుల దండుతో అస్తవ్యస్తంగా మారుతున్న సప్తగిరి సెంటర్!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని సప్తగిరి సమీపంలో ఉన్న కృష్ణా గ్రాండ్ హెూటల్ పరిసరాలు ప్రతిరోజూ రాత్రివేళ ట్రాఫిక్ సమస్యలతో అల్లాడిపోతున్నాయి. రాత్రి 8 గంటలు దాటితే చాలు ఈ ప్రాంతం పూర్తిగా రద్దీకి కేంద్ర బిందువుగా మారుతోంది. హెూటల్‌కు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, అదే ప్రదేశంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నిలిపివేయడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ వెళ్లే ప్రైవేట్ బస్సులన్నీ ఇదే ప్రాంతానికి రావడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతోంది. హెూటల్‌కు వచ్చే ప్రయాణికులు, ట్రావెల్స్ బస్సులు ఎక్కే ప్రయాణికులు రోడ్డుపైనే గుమిగూడటం, బస్సులు అనియంత్రితంగా ఆగడం వల్ల ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. సెంటర్ పాయింట్ కావడంతో రాత్రివేళ రద్దీ మరింత పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఇంతటి తీవ్ర సమస్య ఉన్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు ఈ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలోని మరే ప్రాంతంలో లేని విధంగా ఇక్కడ మాత్రమే రోజూ ట్రాఫిక్ అవరోధాలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెూటల్ యాజమాన్యం కనీసం పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయకపోవడం, ప్రైవేట్ బస్సులు రోడ్డుపై ఆగడాన్ని అడ్డుకోకపోవడం వల్ల దారిన వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి పూట పూర్తిస్థాయిలో ట్రాఫిక్ పోలీసుల నిఘా, అనధికార బస్సుల నిలుపుదలపై కఠిన చర్యలు, హెూటల్ యాజమాన్యంపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### అంతర్జాతీయ

## మానవ హక్కుల సమాఖ్య..

### సోషల్ జస్టిస్ ఇండియా వైస్ చైర్మన్‌గా యు.ఎస్. మధుసూధన్ శర్మ నియామకం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాది యు.ఎస్. మధుసూధన్ శర్మని అంతర్జాతీయ మానవ హక్కుల సమాఖ్య (యునైటెడ్ నేషన్స్ అనుబంధ సంస్థ) సోషల్ జస్టిస్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించింది. ఈ మేరకు గురువారం ఆ సమాఖ్య జాతీయ అధ్యక్షులు హిమాషు డేవిడ్ రాజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా మధుసూదన్ శర్మ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక నియామకం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సామాజిక అవగాహన కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి దిశగా ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. శర్మ సేవలకు గుర్తింపుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఇండియా వైస్ చైర్మన్ మధుసూధన్ శర్మ మాట్లాడుతూ.. యునైటెడ్ నేషన్స్ లక్ష్యలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా సామాజిక న్యాయ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. తనపై ఉంచిన బాధ్యతకు ధన్యవాదములు తెలుపుతూ సమానత్వం, న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. ఈ నియామకం జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తూ శర్మ కు తన నివాసం నందు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.



## ఘనంగా ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమం..!

**తాడిపత్రి, మేజర్ న్యూస్:**తాడిపత్రి పట్టణం లోని విజయలక్ష్మ థియేటర్ ప్రక్కన బీజేపీ నేత రంగనాథరెడ్డి ఉ శ్రీదేవిల ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా 24రోజు గురువారం ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ చింతల వెంకటరమణ స్వామి అర్చకులు శ్రీ చింతలరాయన్ అత్యంత భక్తిశ్రద్ధలను శ్రీ రంగనాథ స్వామి శ్రీ గోదాదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి తిరుప్పావై విశిష్టత గురించి క్షణ్ణంగా వివరించారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



## శివాని సాధించిన విజయాలు యువతకు ఆదర్శం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** క్రీడాకారిణి శివాని సాధించిన విజయాలు యువతకు ఎంతో ఆదర్శమని వ్యక్తులు పేర్కొన్నారు. సౌత్ ఈస్ట్ ఏషియన్ రోటరీ ఇన్ఫర్మేషన్ సెంటర్, మల్టీ డిస్టిక్ ఇన్ఫర్మేషన్ ఆర్గనైజేషన్, రోటరాక్ట్ జిల్లా 3160 మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గుంతకల్ సంయుక్త ఆధ్వర్యంలో మాంటిస్సోరి స్కూల్, గుంతకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువ పారా క్రీడాకారిణి శివాని హెూసూరు ఉప్పర కు యూత్ ఐకాన్ ఆఫ్ ఆంధ్రఉ2026 అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సేరిక్ సౌత్ జోన్ డైరెక్టర్ నాగార్జున్ కర్ణాటకం, రోటరీ క్లబ్ ఆఫ్ గుంతకల్ అధ్యక్షులు యు. సుధీర్ కార్వా అందజేశారు. ఈ కార్యక్రమానికి సత్రశాల సురేష్ గుప్తా, చైర్మన్ వాసవి ఇండస్ట్రీస్, ముఖ్య అతిథిగా హాజరై, శివాని క్రీడా ప్రోత్సాహార్థం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్లు అనిల్ కుమార్, వంశీ కృష్ణతో పాటు రోటరీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై శివానిని అభినందించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో శివాని సాధించిన విజయాలు యువతకు ఆదర్శమని వక్తలు ప్రశంసించారు.

## ఈనెల 13న ముగ్గుల పోటీలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలో నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోంది. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 13వ తేదీ మంగళవారం పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన దలచినవారు తమ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నమోదు చేసుకోవాలని అభ్యర్థులు తమ పేరు, భర్త లేదా తండ్రి పేరు ఇంటి చిరునామాతో పాటు ఫోన్ నెంబర్‌ను తప్పక కనపరచవలయును. 13వ తేదీ ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## వెంకట్రాం మాటతీరు మార్చుకో..

– మున్సిపల్ చైర్మన్ జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి మాట్లాడే మాట తీరు మార్చుకో అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి మాట్లాడిన తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రాం నువ్వు మాట్లాడిన మాటలు వీడియోలు విన్నానని చిలక పలుకులు పలికావని అన్నారు. గత ఎన్నికల ప్రచారంలో అగౌరవపరుస్తూ నువ్వు,బైరెడ్డి ఏం మాట్లాడారు ఏంది నీ పద్ధతి అంటూ ప్రశ్నించారు. ఇంకా నీ రాజకీయ భవిష్యత్తు 30సం ఎదుగుదల ఉంది పద్ధతి మార్చుకో అన్నారు.రాయలసీమ అని తొడలు కొట్టుకోవడం, రాత్రి అయితే ఎక్కువ కారం తినడం, తరువాత ఫైల్స్ ఆపరేషన్ ఏంటి నువ్వు మాట్లాడే తీరు మార్చుకో అన్నారు. రాజకీయాల్లో నాయకులు వ్యతిరేకించడం సహజమని ప్రస్తుతం నువ్వు మాట్లాడే మాటలు ప్రజలు ఒప్పుకోరు వెంకట్రాంరెడ్డి అన్నారు.

### సమస్యల పరిష్కారమే

## పరమావధిగా అహుడ గ్రీవెన్స్..

### పలు అర్జీలను స్వీకరించిన చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్ పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** సమస్యల పరిష్కారమే అహుడ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అన్నారు. గురువారం అహుడ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో వారు పలు అర్జీలను స్వీకరించారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా అహుడ పరిధిలోని లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని చైర్మన్ టిసి వరుణ్ అహుడ అధికారులను సిబ్బందిని ఆదేశించారు.

### జాతీయ సమైక్యత శిబిరానికి

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎంపిక

### అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అనంతపురం కు చెందిన రెండవ సంవత్సరం బీబీఏ విద్యార్థి పి. అజయ్ కుమార్, మూడవ సంవత్సరం బీ.కాం విద్యార్థిని పి. నందిని ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బెంగళూరులోని రేవా విశ్వవిద్యాలయంలో నిర్వహించబడనున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక సమన్వయం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిబిరానికి ఎంపిక కావడం వారి ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. పద్మశ్రీ విద్యార్థులను అభినందించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్



అధికారులు ఎం. విష్ణుప్రియ, డా. బ్రిందా, నాగభూషణ్, సుగప్ప, నాగార్జున, శ్రీనివాసులు, వాణిజ్య విభాగాధిపతి వెంకటస్వామి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి శేఖర్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొని విద్యార్థులు కళాశాలకు, అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకువస్తారని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి..



– రోడ్డు భద్రతా మసోత్సవాలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకునిగురువారం నార్పల నందు ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు ఎం.వి.ఐ రాజగోపాల్ రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వందలాది మంది చిన్నారుల ప్రాణాలు మీ చేతుల్లో ఉంటాయనే విషయాన్ని నిరంతరం గుర్తుంచుకోవాలని సూచించారు. రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. డ్రైవర్లు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు వాడకూడదని, అతివేగం మరియు అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వాహనాలను నియంత్రిత వేగంతో నడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బందితో పాటు వివిధ ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లు మరియు నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పట్టణంలో పర్యటించిన

## ఎమ్మెల్యే జేసి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పాతకోట నందు గురువారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పాతకోట నందు జరుగుతున్న డ్రైనేజీ మరియు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ నిర్మాణం పూర్తి అయితే గాంధీ కట్ట నుండి నంద్యాల రోడ్డు వరకు ప్రయాణికుల రాకపోకలు సులభంతరం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు,కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జేఎన్టీయూలో పలువురు బోధన సిబ్బంది బదిలీలు..

**ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు ఆదేశాల మేరకు ఉత్తర్వులు ఇచ్చిన రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జెఎన్ టియూ అనంతపురం విశ్వవిద్యాలయములో పలువురు బోధనా సిబ్బందిని బదిలో చేస్తూ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఉత్తర్యులు జారీ చేశారు. అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. సురేష్ బాబును ఫారిన్, అల్యూమిని అఫైర్స్ (డిఎ – ఎఫ్ఎ) డైరెక్టర్ గా నియమించారు. జేఎన్టీయూఏ సీఈఏ లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పి. సుజాతను ఫ్యాకల్టీ డెవలప్మెంట్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ గా, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియమించారు. ప్రొఫెసర్ జి. ప్రశాంతిని, మహిళా సాధికారత డైరెక్టర్ గా నియమించారు. ఫ్యూచర్ స్కిల్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి. శోబా బిందును స్కిల్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ గా నియమించారు. సి ఈ ఏ లో కంప్యూటర్ సైన్స్ – ఇంజనీరింగ్ ప్రొఫెసర్ అండ్ ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ ఎస్. వసుందర, ఇండస్ట్రియల్ రిలేషన్స్, ప్లేస్మెంట్స్ అండ్ స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్, గా నియమించారు. డైరెక్టర్, ఐఆర్పి అండ్ ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ కంటిన్యూయస్ అండ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కి సంబంధించిన పనిని కూడా చూసుకుంటారు. ప్రొఫెసర్ లెఫ్టినెంట్ ఎస్. శారద, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్, జేఎన్టీయూఏ లో అదనపు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్–1 గా నియమితులయ్యారు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్–1 ప్రొఫెసర్ జి. శంకర శేఖర్ రాజును పులివెందులలోని జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు బదిలీ చేశారు. జేఎన్టీయూఏ సీఈఏ లోని ఈ సి ఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆచార్య జి. మమత ఎన్ ఎస్ ఎస్ జె ఎన్ టి యు ఏ కోఆర్డినేటర్ గా నియమించారు. అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్వో డాక్టర్ బి. ఓంప్రకాష్ కు ప్రస్తుతం ఉన్న బాధ్యతలతో పాటు ఎన్ఐఆర్ఎఫ్ కోఆర్డినేటర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. జేఎన్టీయూఏ లోని ఈసీఈ విభాగంలో ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ వా. చంద్ర మోహన్ రెడ్డిని జేఎన్టీయూఏపి జేఎన్టీయూఏ సి ఈ పి ఈసీఈ విభాగాధిపతిగా బదిలీ చేశారు. డాక్టర్ జె. శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈ ఈ డిపార్ట్మెంట్ నుండి జేఎన్టీయూఏ సి ఈ పి ఈఈ ఈ విభాగం హెచ్ ఓ డి గా బదిలీ చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. అరుణ ని, జేఎన్టీయూఏ సి ఈ కే కి ఆహార–సాంకేతిక విభాగాధిపతిగా బదిలీ చేశారు, ప్రొఫెసర్ బి. దిలీప్ కుమార్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి జెఎన్టియుఏ సి.ఇ.ఎ. వైస్ ప్రిన్సిపాల్ నియమితులయ్యారు. ప్రొఫెసర్. కె. మాధవి ని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ నుండి ఇంచార్జ్ అఫ్ ఎక్సమినేషన్ పి ఐ ఈ జేఎన్టీయూఏ సీఈఏ కు నియమించారు. ప్రొఫెసర్ ఎస్. అరుణ మస్తానీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, జేఎన్టీయూఏ సి ఈ ఏ ఈసీఈ విభాగాధిపతిగా నియమితులయ్యారు, జేఎన్టీయూఏ సి ఈ ఏ లోని కంప్యూటర్ సైన్స్ ఉ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఆర్. రాజశేఖర్, జేఎన్టీయూఏ సీఈఏ లోని సిఎస్ఈ విభాగం అధిపతిగా నియమితులయ్యారు. ప్రొఫెసర్ కె. జయలక్ష్మి, గణిత శాస్త్ర విభాగం, నుంచి జెఎన్ టియుఎ సిఇఎ, గణిత శాస్త్ర విభాగాధిపతిగా నియమితులయ్యారు. జేఎన్టీయూఏ సిఈపి లో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఉన్న డాక్టర్ ఎస్. జెస్సికా సరితను జేఎన్టీయూఏ సి ఈ పి లో సిఎస్ఈ విభాగం అధిపతిగా నియమించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. రామేశ్వర రెడ్డిని జేఎన్టీయూఏ సి ఈ పి సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జ్ హెచ్ ఓ డి గా నియమించారు. డాక్టర్ ఎ. స్వరూప రాణి, బయోటెక్నాలజీ ప్రొఫెసర్, జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి నుంచి , జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ లో ప్రొఫెసర్ గా నియమించారు. జేఎన్టీయూఏ సి ఈ ఏ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ అయిన డాక్టర్ బి. లలితను అకడమిక్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గా నియమించారు.

# విద్యుత్ చార్జీలు మరింత చవక

### విరివిగా పవన విద్యుత్ సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం అడుగులు

### కేంద్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహాయ సహకారాలు



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కాలుష్యం లేని విద్యుత్ ఉత్పత్తికి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును వెలుగులోకి తీసుకొచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణంగా ఉపయోగించుకుని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలన్న లక్ష్యంతో పనులను వేగవంతం చేయిస్తోంది. ఇందులో భాగంగా రెజోనియా పవర్ ట్రాన్స్మిషన్ సంస్థ ఇప్పటికే పనులను చురుకుగా ముందుకు తీసుకెళ్తోంది. ఇలా ఉత్పత్తి చేసిన విద్యుత్తును అనంతపురం జిల్లా కనేకల్ మండలం ఎల్బీనగర్ నుండి కడప జిల్లా చింతకొమ్మదిన్నె వరకు తీసుకు వెళ్ళేలా ట్రాన్స్మిషన్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం కూడా భూసేకరణ వేగవంతం చేసింది. అధికార యంత్రాంగం భూసేకరణలో కలెక్టర్ నిర్ణయించిన దరకే పరిహారాన్ని రైతులకు నేరుగా డీడీల రూపంలో అందజేస్తుండడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కలెక్టర్ నిర్ణయించిన పరిహారం దాదాపు భూమి యొక్క విలువ కంటే ఎక్కువగా ఉండడం కేవలం రైతు నుండి భూమిని వాడుకోవడానికే అనుమతి పత్రంపై సంతకం పెట్టించుకుని భూమిపైపూర్తి హక్కును రైతుకే ఉండడంతో రైతులు ఆనంద పడుతున్నారు. టవర్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన కొంతమంది రైతులకు భూమిపై తమకు హక్కు లేకుండా పోతుందన్న అపోహలు ఉండటం వాటిని నివృత్తి చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని రకాలు ఏర్పాట్లు చేస్తోంది. ట్రాన్స్మిషన్ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తయితే చౌక ధరకే నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందించడంతో ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.





### నగర అభివృద్ధి పనులతో పాటు

# ఇంటి, నీటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి

### నగర పాలక సంస్థ కమిషనర్

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో కమిషనర్ బాలస్వామి తన ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధికి పన్నులే ప్రధాన ఆదాయ వనరు, ఇవి సకాలంలో వసూలైతే నగర ప్రగతి సాధ్యమవుతుందని కమిషనర్ సిబ్బందికి తెలిపారు. ప్రస్తుతం కేవలము 35.53 శాతము పన్ను వసూళ్లయిందని ఆర్థిక సంవత్సరం ముగింపునకు కేవలం రెండు నెలలు మాత్రమే ఉన్నందున వంద శాతం పన్ను వసూళ్లు చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధముగా ప్రస్తుతము జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతము చేయాలనీ నగరప్రజలకు అన్ని విదాల మౌలిక వసతులను తప్పక కల్పించాలని, ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి సమీక్ష నందు తెలియజేశారు. సమావేశములో ఎస్.ఈ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ అంజయ్య, ఈ ఈ షాకీర్, ఈ ఈ చంద్రశేఖర్, నగరపాలక కార్యదర్శి సునీత , అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.